MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 22 సంచిక: 4 రంగారెడ్డి డిసెంబర్ 2023 పేజీలు : 36 వెల : రూ. 10/-

## సమాఖ్యలకు నవజీవన కల్పనపై సమాలోచనలు !




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
సెర్ప్ , స్త్రీనిధి, ఏపిమాస్
ఉన్నత స్థాయి ప్రతినిధుల సమావేశం

## ఎఫ్ పి ఓల పై ఇండియాలో ఇథియోపియా బృందం అధ్యయనం!



అవగాహన పర్యటన సమన్వయ సంస్థ ఏపిమాస్ బృందంతో ఇథియోపియా బృందం




ఎఫ్ పి ఓలతో ఎస్ బి ఐ అనుసంధానంపై
లక్నోలో ఏపిమాస్ ఆధ్వర్యంలో సదస్సు



ఎఫ్ పి ఓలకు అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ఏర్పాటుపై
ఇ-ఫ్రెష్ తో ఏపిమాస్ ఒప్పందం

NABARD

నాబార్డ్ సౌజన్యంతో ....


మీకు తెలుసా ?

గత 46 ఏళ్ళల్లో (1970-2016 ) ..

- ఉష్ణోగ్రత 0.48 డిగ్రీలు పెరిగింది
  - ❖ దీనివల్ల పంట దిగుబడులు 3%-10% వరకు తగ్గాయి.
- వానాకాలంలో పడే వాన 26 మి.మీ.లు తగ్గింది
  - ❖ 0.1 మి.మీ. వాన తగ్గితే, దిగుబడులు 0.2% -0.3% వరకు తగ్గుతాయి
  - ❖ మొత్తంగా పంట దిగుబడులు 13%-18% వరకు తగ్గాయి.
- వ్యవసాయ ఆదాయం సగటున 15%-25% తగ్గింది

## వాతావరణం మారుతోంది...

ఏటేటా పెరుగుతున్న ఎండలు



వద్దనుకుంటే వానలు...



జీవం కోల్పోతున్న భూములు....



పెరుగుతున్న పంటకు పురుగులు, తెగుళ్ళు ...



## బతుకు భద్రత తగ్గుతోంది...



వాన కోసం ఎదురుచూపులు...



అనుకోని వరదలు ...



మొలకకు అందని నీళ్ళు



చేతికి అందని పంటలు

రానున్న 30 ఏళ్ళల్లో (2020-2050) ...

ఉష్ణోగ్రత 1%- 1.4% పెరుగుతుందని అంచనా ... ఒక్కసారి పరిస్థితి ఊహించండి!!

## మనకున్నది ఇప్పుడు ఒకే మార్గం...

## వాతావరణ మార్పులను తట్టుకునేలా సంసిద్ధం కావడం

NABARD

# మహిళా సాధికారత

సంపుటి 22 సంచిక 4



సంపాదకీయం

## ఆరోగ్యం!

'**ఆ**రోగ్యం మహాభాగ్యం' అని సూక్తి ! అన్ని సంపదలలో ఆరోగ్య సంపద చాలా గొప్పదని అంటారు. నిజమే ... ఎన్ని వున్నా ఆరోగ్యం లేకపోతే, అనుభవించే యోగ్యత లేకపోతే ఏం ప్రయోజనం? ఆరోగ్యం అంటే రోగాలు లేకుండా వుండడం. చెట్టుచేమలతో సహా అన్ని జీవరాసులకు వర్తించే సూత్రం యిది. జీవరాసులకే కాదు, ప్రాణంలేని పదార్థాలకు కూడా వాటికి సోకే రోగాలు వాటికీ వుంటాయి. మన చుట్టూ వాతావరణంలో అసంఖ్యాకంగా రోగకారక క్రిములు వుంటాయి. ప్రకృతిలో సహజంగా వుండే ఈ రోగకారక క్రిములలో చాలావాటిని ఆ ప్రకృతే నిరోధిస్తుంది, నిర్మూలిస్తుంది. అయితే, మిగిలిన ఆ కొద్దిపాటి రోగకారకాలను తట్టుకోవడంకూడా సామాన్యమైన విషయం కాదు. వీటిలో కొన్ని ఒకరినుంచి మరొకరికి సంక్రమించేవి వుంటాయి. వీటితో మరీ ప్రమాదం. కిం కర్తవ్యం? అంటే, మరి అలాంటి రోగకారకాల బారిన పడకుండా వుండాలంటే మనం ఏంచేయాలి? ఇది మనం తల్లి కడుపులో పిండం రూపంలో, గర్భస్త శిశువు రూపంలో వున్నప్పటినుంచి వెంటాడే ప్రశ్న. నిజానికి, కోరి కొరివితో తల గోక్కున్నట్టు మన ఆరోగ్యానికి తెలిసో, తెలియకో మనంచేసుకునే కీడు సంగతి అటుంచితే, మన శరీర నిర్మాణమే కాదు, దాని ఆరోగ్య రహస్యంకూడా మాతృమూర్తి గర్భంలోనే దాగుంది. ఆమె ఆరోగ్యంతోనే, మన ఆరోగ్యం ముడిపడి వుంది. ముఖ్యంగా గర్భస్త దశనుంచి, పాలిచ్చి పెంచే ఆ తల్లి మన ఆలనపాలన చూసే దశ వరకు కూడా మన ఆరోగ్యానికి చిరునామా మాతృమూర్తే! కాని, భవిష్యత్ తరాల భవిష్యత్తును, ఆరోగ్య స్థాయిని నిర్ణయించే ఆ తల్లే అనారోగ్యం పాలైతే, ఆరోగ్య రక్షణ కరవైతే యిక మనకు భద్రమైన భవిష్యత్తు ఎక్కడిది? రోగ నిరోధక శక్తి మనకు తల్లి నుంచే, ముఖ్యంగా తల్లి పాలనుంచి లభిస్తుంది. మన దేశపు మహిళలలో దాదాపు 60 శాతం మంది రక్త హీనతతో బాధపడుతున్నారు. పేదలవాడలలో ఈ సంఖ్య మరింత అధికం. పోషకాహార లోపమే ఇందుకు ప్రధాన కారణం. మాతృమూర్తికే రోగనిరోధక శక్తి తక్కువైతే, యిక ఆమె సంతానానికి ఆరోగ్యం ఎక్కడనుంచి వస్తుంది? ఈ సమస్యను అలాగే వదిలితే భవిష్యత్ తరాలు అనారోగ్యాలతో కునారిల్లుతూ, జాతి నిర్వీర్యమవుతుంది. అందుకనే ప్రపంచదేశాలన్నీ గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ పట్ల అత్యంత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్నాయి. ప్రభుత్వాలు, అనేక ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ఈ దుస్థితిని ఎదుర్కోవడానికి రకరకాల వ్యూహాలను అమలుపరుస్తున్నాయి, ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఏపిమాస్ కూడా ఈ రంగంలో ఎప్పటినుంచో తనవంతు కృషిచేస్తున్నది. మహిళల పోషకాహారం, శుభ్రమైన త్రాగునీరు, పారిశుధ్యం–పరిశుభ్రత వంటి అనేక ప్రాజెక్టులను నిర్వహిస్తూ, మహిళల, పేదల, ప్రజల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్నది. ఈ ప్రాజెక్టుల నిర్వహణలోని మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఇందులో స్వయం సహాయ సంఘాల (ఎస్ హెచ్ జి ల) మహిళలకు కీలక పాత్ర కల్పించడం. ఇది ఉభయతారకంగా అటుఆరోగ్య సంరక్షణతో పాటు యిటు పేద మహిళలను సంఘటితపరచి, వారు ప్రభుత్వ పథకాల నుంచి, ప్రభుత్వేతర సంస్థల కార్యక్రమాలనుంచి, యితర అనేక విధాలుగా లబ్ధిపొందే అవకాశాలను అందిస్తుంది. ఏపిమాస్ మరో అడుగు ముందుకేసి, కొన్ని బస్తీలలో చాలాకాలంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా, మూతపడిన సంఘాలను తిరిగి ప్రారంభించేలా చేస్తున్నది. సంఘాలకు దూరమైన సభ్యులను తిరిగి చైతన్యపరచి, సంఘాలను పునరుద్ధరించి, సంఘ కార్యక్రమాలతోపాటు వారు తమ ఆరోగ్య సంరక్షణ పట్ల తగిన జాగ్రత్త వహించేలా కృషిచేస్తున్నది. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన సంఘాలు, సమాఖ్యలు చాలావరకు నేడు వివిధ కారణాలవల్ల నిద్రాణంగా, నిస్తేజంగా వున్నాయి. వాటిని పునరుద్ధరించడం సులభమేంకాదు. అయినా, ఈ సవాలును సమర్థంగా ఎదుర్కోవడానికి ఏపిమాస్ కట్టుబడి వుంది. దేశ వ్యాప్తంగా ఉత్తమ స్వయంసహాయ సంఘాలను ఎంపికచేసి, పురస్కారాలతో వాటిని ప్రోత్సహించడం, ప్రేరణ కలిగించడం యిందులో భాగమే. ఇప్పుడు మహిళల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార ప్రాజెక్టు ద్వారా కూడా స్వయంసహాయ సంఘాలకు తిరిగి పూర్వ వైభవం తేవడానికి ఏపిమాస్ ప్రయత్నిస్తున్నది. భవ్యభవిష్యత్తుకు మూలమైన మహిళల ఆరోగ్య సంరక్షణకు, వారి సంఘటిత ప్రగతి సాధన ఉద్యమానికి ఎంతగా తోడ్పాటు అందిస్తే, ప్రపంచం అంత సురక్షితం! శుభప్రదం!



Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**

నిన్ను నీవు చిన్నబుచ్చుకోవడం కూడా సరికాదు; నీవూ ఎన్నిటికో ఆధారం, మరెందరికో అండ

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి**  అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఎల్. భవాని, జి. దివ్యశ్రీ, ఎం. భార్గవి, జి. శ్రీనివాస్, ఎస్. ప్రహ్లాదయ్య

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి  కన్సల్టెంట్ : కె.రఘురామరాజు

సమన్వయ సహకారం : పి. ఝాన్సీ లక్ష్మి

## లోపలి పేజీలలో ....


- ఇథియోపియా బృందం ఇండియా పర్యటన! 05
- ఖండాంతరాలకు విస్తరిస్తున్న ఎఫ్ పి ఓలు ! 07
- స్వయంశక్తితో జీవన వికాసానికి ప్రణాళిక! 10
- మహిళల్లో ఐరన్‌లోపాన్ని నివారించే గింజలు! 12
- బస్తీలలో కొత్త సంఘాల ఏర్పాటు 13
- ఓట్లుగా చూస్తున్నారు ... సీట్లు ఇవ్వట్లేదు! 15
- లక్నోలో ఎఫ్ పి ఓ – ఎస్ బి ఐ సదస్సు ! 17
- వ్యర్థాలకు విలువతెచ్చిన రాజీబెన్ ! 18
- శ్రమజీవుల 'బరువు' తగ్గించిన గణేశుడు ! 20
- లాభాలు కురిపిస్తున్న పూల సాగు.. 22
- ప్రాజెక్టులలో ఇంటర్న్‌ల తోడ్పాటు! 23
- అసోంలో తెలుగు ఐ ఏ ఎస్ ఆదర్శ పథం ! 25
- తెలంగాణాలో టి–మాస్ ప్రణాళిక! 28
- పోస్టాఫీస్ డిపాజిట్స్ రూల్స్ మారాయ్.. 30
- రైతు తలరాతను మార్చేసిన ఇజ్రాయెల్ చెట్టు 31
- ఈ చెట్లను పెంచండి...కోటీశ్వరులు కండి! 32
- మరుగుజ్జు అయితేనేం ... ఐఏఎస్ ఆఫీసర్ ! 34


### 'మహిళాభివృద్ధి సొసైటీ' (ఏపిమాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్లకు | : | రూ. 200 |
| మూడేళ్లకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | | |
|---|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : | రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : | రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : | రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**


మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118

Web: www.apmas.org, E Mail: info@apmas.org

సూర్యోదయం అవకాశాలను అందిస్తుంది, సూర్యాస్తమయం ఆ అవకాశాలను ఏంచేశావని నిలదీస్తుంది

# ఇథియోపియా బృందం ఇండియా పర్యటన!

## ఎఫ్ పి ఓ లపై మూడు రాష్ట్రాలలో అవగాహన పర్యటన ... ఏపిమాస్ నిర్వహణ

– జి. శ్రీనివాస్

ఇథియోపియా దేశానికి చెందిన పది మంది ఉన్నతాధికారుల బృందం మన దేశంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఓలు, ఎఫ్‌పిసిలు) నిర్వహణ తీరు తెన్నులను, అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయడానికి మన దేశంలో 15-11-2023వ తేదీ నుంచి 24-11-2023వ తేదీ వరకు పదిరోజుల పాటు పర్యటించింది. వీరి అవగాహన పర్యటనను ఏపిమాస్, జర్మనీకి చెందిన జి.ఐ.జడ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి.



ఈ బృందంలో విధానాల రూపకల్పన అధికారులు, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారులు, వ్యవసాయ పరివర్తన సంస్థ (ఏ.టి.ఐ) అధికారులు ఉన్నారు. **అవగాహన పర్యటన ఆశయం**

- రైతు ఉత్పత్తిదారులసంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహాల విధివిధానాలు , పొందిన అనుభవాల గురించి తెలుసుకోవటం.
- రైతుఉత్పత్తిదారులసంస్థల ఉత్తమ నిర్వహణ పద్దతుల గురించి, రైతుఉత్పత్తిదారుల కంపెనీలు నడిపే విధివిధానాల గురించి తెలుసుకోవటం.
- ఉత్పత్తిదారుల కంపెనీ, సహకార సంస్థలు, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మధ్య చట్టపరంగా, కార్యాచరణ పరంగా వున్న పోలికలను, తేడాలను అర్థం చేసుకోవటం.
- రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఉత్తమ పాలనా విధానాన్ని, సంస్థాగత ఏర్పాటును తెలుసుకోవటం.

ఇథియోపియా బృందం అవగాహన పర్యటన ఆశయాలకు అనుగుణంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో క్షేత్ర సందర్శన ఏర్పాటు జరిగింది.

**అవగాహన పర్యటన వివరాలు**

***మహారాష్ట్ర:*** కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), బారామతి, పూణే; కృషి నవకల్పన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, పూణే ; సావిత్రిబాయి ఫులే రైతు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ, పూణే ; సహ్యాద్రి ఫామ్స్, నాసిక్

***కర్ణాటక :*** బెంగళూరులో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు

***ఆంధ్రప్రదేశ్ :*** అన్నమయ్య జిల్లా మదనపల్లె కొండయ్యగారి పల్లె రైతు, గ్రామ రైతు సంఘం,



రెడ్డివారిపల్లె రైతు, గ్రామ రైతు సంఘం, నిమ్మనపల్లె రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, టమాట మండి, యం.టమాట ఫెడరేషన్, కుర్బాలకోట, వాల్మీకిపురం రైతు ఉత్పత్తిదారుల

సంస్థల వివిధ కార్యక్రమాలు.

ఈ కార్యక్రమాల నిర్వహణలో ఏపిమాస్, జి ఐ జడ్ తో పాటు ఆ ప్రాంతీయ కె వి కె లు, సహ్యాద్రి ఫామ్స్ పాలుపంచుకున్నాయి.

ఈ బృందం సభ్యులు పైన పేర్కొన్న విధంగా మూడు రాష్ట్రాలలోని వివిధ రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సందర్శించారు. వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను తిలకించారు. వివిధ సంస్థల అధికారులు, సభ్యులు, సిబ్బంది మొదలగు వారితో చర్చించి సంస్థల నిర్వహణ, అమలుతీరు గురించి తెలుసుకున్నారు. భారతదేశములో రైతు



ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటులో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల సహకారం, సంస్థల మధ్య అనుబంధం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సంబంధించి మనదేశంలోని వివిధ ప్రభుత్వ విధానాలను అవగాహన చేసుకొన్నారు.

అధ్యయన పర్యాటన ముఖ్యంగా మూడు భాగాలుగా జరిగింది. మొదటి దశ: ఈ బృందం సభ్యులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బందితో నేరుగా కలిసి చర్చించారు. విషయాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

రెండవది రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమంలో ఏపిమాస్, వృత్తి, జి.ఐ.జడ్ లాంటి సంస్థలలోని అధిక ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన నిపుణుల బృందం అయిన శ్రీ సి.యస్. రెడ్డి , శ్రీ యన్.వి.రమణ, శ్రీమతి రామలక్ష్మి, శ్రీమతి రాగిణి , శ్రీ నరసింహమూర్తి , శ్రీ ధనుంజయ్, లిసా గారు, అజిత్ భోర్ , శ్రీ వినాయకరెడ్డి, ఏపిమాస్ ప్రాజెక్ట్ మేనేజర్‌లు, సిబ్బంది మొదలగు వారి ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై చక్కని అవగాహన పొందారు. **మూడవ దశ:** క్షేత్ర సందర్శన, శిక్షణలో నేర్చుకున్న విషయాలపై ఎప్పటికప్పుడు చర్చలు, సందేహాల నివృత్తి వారికి ఎంతో ఉపయోగపడింది. నేర్చుకున్న, తెలుసుకున్న అంశాల ఆధారంగా వారు ఒక చక్కని కార్యాచరణ ప్రణాళికను కూడా తయారు చేసుకున్నారు. ఈ క్షేత్ర సందర్శనలో శ్రీమతి రామలక్ష్మి , శ్రీ జి. శ్రీనివాస్, శ్రీ నరసింహమూర్తి , శ్రీ అజిత్ భోర్ ఈ బృందం వెంట ఉండి అన్ని విషయాలు అర్థం అయ్యేలాగా వారి భాషలో తర్జుమా చేసి తెలియజేశారు.

కార్యక్రమం చివరిరోజు బృంద సభ్యులు తాము నేర్చుకున్న అంశాలను, తమ అనుభవాలను గురించి చర్చించారు. ఇథియోపియా టీం సభ్యులు మాట్లాడుతూ ఇంత చక్కని ప్రణాళికతో పదిరోజుల పర్యటన తమకు ఎంతో ఉపయోగకరంగా వున్నదని, ఇథియోపియాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యుల కోసం తాము తయారు చేయాలనుకున్న పాలసీలకు ఈ సందర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రైతు సంస్థల కోసం ప్రభుత్వం, జి.ఐ.జడ్, ఏపిమాస్ లాంటి సంస్థలు అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జి.ఐ.జడ్ ఇండియా విభాగం వారికి, ఏపిమాస్ వారికి హాజరైన టీం సభ్యులందరూ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ■

ప్రపంచానికి అసలు సమస్య హింసోన్మాదులతో కాదు, సాధు స్వభావం పేరుతో నోరు మెదపకుండా చూసేవారితో

# ఖండాంతరాలకు విస్తరిస్తున్న ఎఫ్ పి ఓలు !

– వినాయకరెడ్డి, ప్రహల్లాద

ఆహార మరియు వ్యవసాయ రంగంలో వివిధ రకాల నూతన సంస్కరణలు చేపట్టి ఉత్పత్తి, ఉత్పాదక, అదాయాలను పెంపుదలతో పాటు, పంట వ్యయాలను తగ్గించడం, వివిధ రకాల విపత్తుల నుండి రైతులను జాగరూక పరుచుటకు జర్మని దేశ ఆర్థిక సహాయంతో జి.ఐ.జెడ్ సంస్థ ప్రపంచములోని అనేక దేశాలలో వివిధ రకాల విలువ గొలుసు కార్యక్రమాలను అమలు పరుచుచున్న విషయం మహిళా సాధికారత పాఠకులకు విదితమే. అందులో భాగంగా భారతదేశంలోని హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కూడా వివిధ రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నది.



ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎనిమిది మండలములలో 2015 నుండి ఎనిమిది సంవత్సరాలు ఏపిమాస్ సంస్థ హరిత వినూత్న కేంద్ర పథకంను నిర్విరామముగా విజయవంతంగా అమలు పరిచినది. జి.ఐ.జెడ్ వారితో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ పథకం 2022 డిసెంబరు నాటికి పూర్తి అయినది. అయినప్పటికిని ఈ ఎనిమిది (రామసముద్రం, మదనపల్లి, నిమ్మనపల్లి, పలమనేరు, వి.కోట, కురబలకోట, వ్లమికిపురం మరియు కలికిరి మండలములో రైతు ఉత్పత్తిదారు సంఘాలు నిర్విరామంగా కొనసాగుచూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నవి. భారతదేశంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారు సంఘాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రపంచంలోని ఇతర దేశాలకు మార్గదర్శిగా నిలుస్తున్నవి.

**ఇథియోపియా దేశంలో రైతు ఉత్పత్తిదారు సంస్థల నూతన ప్రవేశము :**

భారతదేశంలో విజయవంతం అయిన రైతు ఉత్పత్తిదారు సంఘాల మాదిరిగానేఇథియోపియా దేశం లో కూడా రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేసి అక్కడ రైతులకు తోడ్పాటు అందించాలని జి.ఐ.జెడ్ సంస్థ నిర్ణయించి



అక్కడ ప్రభుత్వ మరియు ప్రైవేటు అధికారులతో ఒక బృందంను ఏర్పాటు చేసినది. బృందంలోని అధికారులు.

1.శ్రీ దాసలేన్ దుగుమ 2.శ్రీరేట వేగరి, 3.శ్రీ అబ్దుల్ సేమేద్ అబ్దో 4.శ్రీ ఆగిదే మొల్ల 5.శ్రీ లిన్గెరెవ్ అబేశ 6.శ్రీ కింది అయేశం 7.శ్రీ జేరిహున్ అబెబే 8.శ్రీ సుల్తాన్ మహామ్మేద్ 9.శ్రీమతిఎవోర్క్ వోహ అస్సేఫా. ఈ బృందంలో బెంగలూరు వృత్తి సంస్థ నుండి శ్రీ మూర్తి పాల్గొన్నారు.

ఈ బృందానికి జి.ఐ.జెడ్ నుండి శ్రీ ఫిక్రే లేమేస్సా నాయకత్వం వహించుచున్నారు. వారికి తగిన అవగాహన

ఇచ్చుటకు భారతదేశంలోని రైతు ఉత్పత్తిదారు సంస్థలను చూపించాలని జి.ఐ జెడ్ సంస్థ నిర్ణయించింది

**భారత దేశంలో వనరుల సంస్థగా ఏపిమాస్ (రిసోర్సు ఏజన్సీ**



**ఇన్ ఇండియా):**

చిన్న, సన్నకారు, మహిళలు మరియు యువత అభివృద్దే ధ్యేయంగా 2001వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హైదరాబాదు కేంద్రంగా శ్రీసి.ఎస్.రెడ్డి గారి నాయకత్వంలో ఏర్పడి అనేక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తెలంగాణా రాష్ట్రములలో విజయవంతంగా అమలు పరుస్తున్న ఏపిమాస్ సంస్థను జి.ఐ.జెడ్ జర్మని వారు ఎంపిక చేసి ఇథియోపియా బృందమునకు రైతు ఉత్పత్తిదారు సంస్థల ఆవశ్యకత, ఏర్పాటు విధానము, సభ్య రైతులకు కలిగే ప్రయోజనము మొదలగు అంశాలపై అవగాహన కలిగించి, క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి ఏర్పాటు కార్యక్రమాలను చేపట్టాలని కోరినారు.

బెంగలూరు నగరంలో నవంబరు నెలలో వారం రోజుల పాటు శిక్షణ పొందిన ఇథియోపియా బృందం రెండు ఉప బృందాలుగా ఏర్పడి నవంబరు 22 మరియు 23 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నమయ్య జిల్లాలోని నిమ్మనపల్లి, కురబలకోట మరియు వాల్మీకిపురం మండలముల లోని వివిధ కార్యక్రమాలను సందర్శించి అక్కడ సభ్య రైతులతో మాట్లాడి రైతు ఉత్పత్తిదారు సంస్థలు చేపట్టిన కార్యక్రమాల ప్రగతిని చూసి సంతోషం వ్యక్తం చేసినారు. అంతేగాక గ్రామాలలోని పొలముల వద్దకు వెళ్లి రైతులు పాడించే పంటలను మరియు వారు ఉపయోగించే వివిధ రకాల వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.

- ⇨ నిమ్మనపల్లి మండలంలోని కొండయ్యగారిపల్లి గ్రామ రైతు సంఘం పాలకవర్గ సభ్యులతో చర్చించి శ్రీరామ రైతు సంఘం ప్రగతిని తెలుసుకోవడం జరిగినది.
- ⇨ రెడ్డివారిపల్లి గ్రామ రైతు సంఘ పాలకవర్గ సభ్యులతో చర్చించి సోమానపల్లి శ్రీ ఓబులేశ్వర రైతు సంఘం ప్రగతిపై అవగాహన పొందడం జరిగింది.
- ⇨ నిమ్మనపల్లి రైతు ఉత్పత్తిదారు కంపెని నిర్వహించే రైతు సమృద్ధి కేంద్రమును సందర్శించి అక్కడ అందుబాటులోని వివిధ రకాల ఉత్పాదకాలను చూసి, కంపెని సభ్య రైతుల అవసరాలను ఏవిధంగా తీరుస్తా వుందో కంపెని పాలకవర్గ సభ్యులతో చర్చించడం జరిగినది.
- ⇨ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మదనపల్లి టమాట మార్కెట్‌ను సందర్శించి అక్కడ జరిగే క్రయ విక్రయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.
- ⇨ వాల్మీకిపురం మరియు కురబలకోట మండలంలను సందర్శించి అక్కడ అచరణలో వున్న వివిధ రకాల సేంద్రియు వ్యవసాయ విధానాలను పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడడం జరిగింది.
- ⇨ సౌరశక్తి తో పనిచేసే వివిధరకాల పరికరాలు అనగా బయో ఫెర్మెంటర్, సోలార్ స్ప్రేయర్, సోలార్ ట్రాప్స్ లను పరిశీలించి, అక్కడ రైతులతో మాట్లాడినారు.



- ⇨ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఏపిమాస్ సంస్థ ద్వారా

నీ శక్తి సామర్థ్యాలను చిన్నబుచ్చేవారే నీ పురోగతికి కారకులు, వారి వల్లనే నీ సత్తా మెరుగవుతుంది

ఏర్పాటైన 28 రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో ఏర్పాటైన సమాఖ్య – ఎం. టమాట రైతు ఉత్పత్తిదారుల కంపెని పాలకవర్గ సభ్యులతో చర్చించి సమాఖ్య ద్వారా సభ్య సంస్థలకు అందించే వివిధ రకాల సేవలను తెలుసుకోవడం జరిగింది.

అనంతరం కంపెనీ పాలకవర్గ సభ్యులు మరియు ఇథియోపియా బృందం కలసి ఆట పాటలతో క్షేత్ర సందర్శన ముగిసినది. ఏపిమాస్ వారు ఏర్పాటు చేసిన రైతు సంఘాల నుండి అనేక విషయాలు నేర్చుకున్నామని, ఇక్కడ నేర్చుకున్న విషయాలు తమ దేశంలో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయడానికి చాలా ఉపయోగపడ్డాయని బృంద నాయకుడు శ్రీ ఫిక్రే లేమేస్సా తెలియజేసినారు.



**కేంద్ర ప్రభుత్వ 10 వేల రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటుపై అవగాహన:**

చివరిగా హార్స్‌లీహిల్స్‌లో జరిగిన ముగింపు సమావేశంలో భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 10 వేల రైతు ఉత్పత్తిదారు సంఘాల ఏర్పాటు వాటి ప్రగతి వివరాలను శ్రీ ఎన్.వినాయక రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరించినారు. ఈ 10 వేల రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటును అమలు చేయుటకు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన నాబార్డు, ఎన్.సి.డి.సి, ఎస్.ఎఫ్.ఎ.సి, నాఫేడ్ మొదలగు నాలుగు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి వాటిద్వారా క్షేత్ర స్థాయిలో రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేయుటకు క్లస్టర్‌స్థాయి వ్యాపార సంస్థలు (సి.బి.బి.ఓ లు)గా కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను ఎంపిక చేసి చిన్న మరియు సన్నకారు రైతులతో రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేయుచున్నారు.

కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి రైతు ఉత్పత్తిదారు సంస్థకు నిర్వహణ వ్యయాల కొరకు మూడు సంవత్సరాల కాలపరిమితికి రూ.18.0 లక్షలు, పెట్టుబడి నిధి కొరకు గరిష్టంగా రూ.లు 15.0 లక్షలు మంజూరు చేస్తారు. అదేవిధంగా సి.బి.బి.ఓ లకు కూడా 5 సంవత్సరాలకు నిధులు మంజూరు చేస్తారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కుడా రైతు ఉత్పత్తిదారు సంస్థలకు అనేక ప్రోత్సాహకాలు అందిచుచున్నారు.

నాబార్డు, ఎన్.సి.డి.సి, ఎస్.ఎఫ్.ఎ.సి సంస్థలు ఏపిమాస్‌ను సి.బి.బి.ఓగా గుర్తించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మరియు బీహార్ రాష్ట్రాలలో 45 రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేయాలని కోరినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేసినారు. ఇప్పుడు ఈ సంస్థలు వివిధ రకాల లైసెన్సులు కలిగి వ్యాపార కార్యక్రమాలను వియయ వంతంగా అమలు చేయుచున్నారు.

**శిక్షణలో రిసోర్సు సపోర్ట్ :**

శిక్షణా కార్యక్రమంలో ఏపిమాస్ నుండి శ్రీ సి.ఎస్.రెడ్డి సి.ఈ.ఓ, శ్రీమతి ఎస్.రామలక్ష్మి, శ్రీ జి. శ్రీనివాస్ రిసోర్స్ సపోర్ట్ అందించి రైతు ఉత్పత్తిదారు సంఘాల పుట్టు పూర్వోత్తరాలు, ప్రస్తుత ప్రగతి మరియు భవిష్యత్‌లో చిన్న మరియు సన్నకారు రైతులకు కలిగే ప్రయోజనాలు కూలంకుషంగా వివరించడం జరిగింది.

**క్షేత్రస్థాయిలో రిసోర్సు సపోర్టు :**

క్షేత్ర సందర్శనలో రెండు ఉప బృందాలకు శ్రీమతి ఎస్. రామలక్ష్మి మరియు శ్రీ జి. శ్రీనివాస్ నాయకత్వం వహించగా ప్రాజెక్ట్ మేనేజర్లు, ఎఫ్. పి. ఓ. సి, ఈ.ఓ. లు మరియు ఇతర ప్రాజెక్ట్ సిబ్బంది వివిధ రకాల తోడ్పాటు అందించారు.

శ్రీ ఎన్. వినాయకరెడ్డి, ప్రాజెక్ట్ సంచాలకులు, ఏపిమాస్ మదనపల్లి వారి మార్గదర్శకత్వంలో ఈ బృంద క్షేత్ర సందర్శన విజయవంతం అయింది.

■

చిరునవ్వుకు అర్థం విచారం లేకపోవడం కాదు, విచారాన్ని ఎలా నిగ్రహించుకోవాలో తెలియడం

# స్వయంశక్తితో జీవన వికాసానికి ప్రణాళిక!

## సమాఖ్యల భవితవ్యంపై ఆంధ్రప్రదేశ్ సెర్ప్, స్త్రీనిధి, ఏపిమాస్ చర్చాగోష్ఠి

– ఎస్ రామలక్ష్మి

ఏ విశిష్ట ప్రయోజనాన్ని సాధించడంకోసం స్వయంసహాయ సమాఖ్యలు ఆవిర్భవించాయో, ఆ మహదాశయాన్ని మరల స్ఫూర్తిమంతం చేయడం, ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ 'సెర్ప్' (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) నిర్వహించవలసిన పాత్రను విశ్లేషించడం ప్రధాన లక్ష్యాలుగా, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్ ప్రేరణతో, ఏపిమాస్ సమన్వయ కర్తగా, ఆంధ్రప్రదేశ్ సెర్ప్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల సమావేశం విజయవాడలోని సెర్ప్ ప్రధానకార్యాలయ సమావేశ మందిరంలో 2023 అక్టోబర్ 26 న జరిగింది. శ్రీ బుడితి రాజశేఖర్‌తోపాటు, సెర్ప్ సి ఇ ఓ శ్రీ ఇంతియాజ్, అదనపు సి ఇ ఓ, డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆంధ్రప్రదేశ్ స్త్రీ నిధి ఎం డి శ్రీ నాంచారయ్య, స్త్రీ నిధి డి జి ఎం, ఏపిమాస్ సి ఇ ఓ, ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి, లీడ్ కన్సల్టెంట్ శ్రీమతి రామలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సెర్ప్ సి ఇ ఓ శ్రీ ఇంతియాజ్ స్వాగత ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. అనంతరం శ్రీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ, స్వయంసహాయ ఉద్యమానికి మూడు దశాబ్దాలు నిండిన తర్వాత ఈనాటికి కూడా మనం ఆ ఉద్యమ సాఫల్యాన్ని ఎస్ హెచ్ జి మహిళలు పొందుతున్న రుణ మొత్తాలతో, వారు సక్రమంగా రుణాలను తిరిగి చెల్లిస్తున్న సామర్థ్యంతో బేరీజువేసి చూస్తుండడం విచారకరమని అన్నారు. నూటికి నూరు శాతం వసూళ్ళతో వీరికి అప్పులిచ్చిన బ్యాంకులు గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందుతున్నాయని, నిజానికి యిది బ్యాంకుల విజయమే కాని, ఎస్ హెచ్ జి ల విజయం కాదని శ్రీ రాజశేఖర్ వివరించి చెప్పారు.

**అప్పులు కాదు ... ప్రగతి కావాలి**

పొందిన అప్పులతో ఫలితాల సాధనపైన, ప్రగతి సూచికలలో ముందడుగులు వేయడంపైన దృష్టి కేంద్రీకరించాలని శ్రీ రాజశేఖర్ సూచించారు. ఎస్ హెచ్ జి సభ్యుల కుటుంబాలు ఎంతగా ముందడుగు వేయగలుగుతున్నాయి, వారి జీవన శైలి ఏ మేరకు మెరుగైంది, ఎందరు సభ్యులకు వారి పేరిట ఆస్తులు సమకూరాయి మొదలైన అంశాలను కొలమానాలుగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. సహకార ఘనచరిత్ర కలిగిన , అత్యధిక సంఖ్యలో ఎస్ హెచ్ జిలు వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నానాటికి బాల్యవివాహాల సంఖ్య పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ రాజశేఖర్ ఆవేదన వ్యక్తంచేశారు.

అనంతరం ఏపిమాస్ సి ఇ ఓ , ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి, లీడ్ కన్సల్టెంట్ శ్రీమతి రామలక్ష్మి స్వయంసహాయ సమాఖ్యలు సొంత యాజమాన్యంలో, సొంత నిర్వహణలో, సుస్థిరాభివృద్ధి సాధించడానికి వీలుగా వాటిలో సానుకూల స్పందనను, ఆ ప్రేరణకు సహకరించే సంస్థగా సెర్ప్ కార్యనిర్వహణను పునరుద్ధరించవలసిన ఆవశ్యకతను, ప్రాధాన్యాన్ని వివరించారు.

**చర్చల సారాంశం**

ఎస్ హెచ్ జి లు, వి ఓ లు, మండల సమాఖ్య లు, జిల్లా సమాఖ్యలు సభ్యుల యాజమాన్యంలో, సభ్యుల నిర్వహణలో, సభ్యుల నియంత్రణలో పనిచేసే సంస్థలుగా ఎదిగేలా ప్రేరణ కలిగించాలి. 'సభ్యుల పొదుపుల' ప్రాముఖ్యాన్ని పునరుద్ధరించాలి. పొదుపుల పర్యవేక్షణ, సమర్ధ వినియోగం, సంస్థాగత రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ఎంతో ముఖ్యం.

సహవాసిక, సేవ బ్యాంక్ తరహాలో పొదుపుల ఆధారంగా పనిచేసే సంస్థలు సభ్యుల వ్యక్తిగత పెట్టుబడులతో, మూలధనాన్ని సమకూర్చుకుంటాయి. ఈ నమూనా సంస్థకు ఆర్థిక ఆధారాన్ని ఏర్పాటుచేయడమే కాకుండా, కలసికట్టుగా అందరిలో బాధ్యతను, జవాబుదారీతనాన్ని కలిగిస్తుంది. (ఈ

అవకాశాలు సూర్యోదయం లాంటివి, ఏ రోజు జాప్యం చేస్తే ఆ రోజుకు ఇక అంతే, చేయిజారినట్టే !

అంశాలను నేరుగా తెలుసుకోవడంకోసం సెర్ప్ పి డి లు, పి ఎంలు , క్షేత్రస్థాయి ముఖ్య సిబ్బంది అహ్మదాబాద్ లోని సేవాబ్యాంక్ ను, వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలో సి డి ఎఫ్ (సహవాసిక) ఏర్పాటుచేసిన సహకార సంస్థలను సందర్శించాలని సూచన వచ్చింది).

ఎస్ హెచ్ జి సమాఖ్యలు డిమాండ్‌కు తగినట్టుగా పనిచేసే వ్యవస్థను కలిగి వుండాలి. ఇవి మహిళలు తమ కలలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మద్దతు యివ్వగలిగి వుండాలి. సమాఖ్యల కేంద్రీయ సంస్థగా స్త్రీ నిధి ఈ విషయంలో నాయకత్వ పాత్ర వహించాలి.

జిల్లా, మండల స్థాయి సమాఖ్యల పాత్రను తిరిగి రూపొందించడం అవసరం. వచ్చే ఐదేళ్ళ కాలానికి విజన్ రూపకల్పనతో దీనికి నాంది పలకాలి. మండల సమాఖ్యలు ఎఫ్ పి ఓల వంటి సామాజిక, సంఘటిత వ్యాపార నిర్వహణను ప్రోత్సహించాలి.మండల సమాఖ్యలు ఆరోగ్యం, పోషకాహారం, పారిశుధ్యం, మహిళలపై ఆఘాయిత్యాలు, బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యలను ఎదుర్కొనే సామాజిక సంస్థల పాత్రనుకూడా నిర్వహించాలి.

అన్ని స్థాయిలలో సామర్థ్యం పెంపుదలకు ప్రాధాన్యం యివ్వాలి.సామాజిక సభ్యులలో, సిబ్బందిలో అవగాహన పెంచడంకోసం ఆన్‌లైన్ శిక్షణ, సాంకేతికత వినియోగం వంటి భిన్న మార్గాలను ఎంచుకోవాలి.

అనంతరం , అశించిన ఫలితాల సాధనకు కీలక మద్దతు ప్రక్రియను ఎలా పునరుద్ధరించాలో సెర్ప్ సిబ్బంది అనేక ప్రతిపాదనలు చేశారు.

సమాఖ్యల తీరు క్రమ పరిణామ విధానం నుంచి నిర్ణీత లక్ష్యాల సాధన విధానానికి దారుణంగా మారిపోయిందిఈ ధోరణి దీర్ఘకాలంలో సమాఖ్యల, ఎస్ హెచ్ జిల సుస్థిరత్వం ప్రమాదంలో పడుతున్నది.సభ్యుల పరస్పర నిర్వహణ కాకుండా సిబ్బందిపై ఆధారపడుతున్నారు.వారి అజమాయిషీకి లొగ్గుతున్నారు. లక్ష్యాల సాధన కోసం ఒత్తిడి చేయడం కాకుండా, విభిన్న భాగస్వాముల నుంచి సలహాలను, ప్రతిపాదనలను స్వీకరించి , తగిన విధానాలను రూపొందించే కీలక బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలి .

వివిధ స్థాయిలలో పొదుపులపైన ప్రత్యేక శ్రద్ధ, పొదుపుల వినియోగంపై న, పొదుపులను సమకూర్చుకోవడాన్ని, అంతర్గత అప్పుల పర్యవేక్షణపైన దృష్టి కేంద్రీకరించాలి.

అర్హతకలిగిన , చైతన్యవంతులైన యువ నిపుణులు అభివృద్ధి రణగంలో చేరుతున్నప్పటికి, వారు సమాఖ్యలతో దీర్ఘకాలం కొనసాగలేకపోతున్నారు.

నాయకత్వం మార్పు, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించడం అవసరం. సవయంసహాయ రంగం అన్ని స్థాయిలలో పెద్దల చేతిలో బందీకావడం, తగిన అవగాహనలేని నాయకులు, రాజకీయ రంగు పులుముకోవడం వంటి అనేక రుగ్మతలతో కునారిల్లుతున్నది.

ఎస్ హెచ్ జి లు సక్రమంగా సమావేశాలను నిర్వహించుకోవడం లేదు. అనేక సెర్ప్ సమావేశాలలో జిల్లా సమాఖ్యలనుంచి ప్రాతినిధ్యం వుండడంలేదు. ఇది సిబ్బందికి–స్వయంసహాయ సభ్యులకు మధ్య విశ్వసనీయతను మరింత దిగజార్చుచున్నది.

సభ్య కుటుంబాలపై తన ప్రభావాన్ని అంచనా వేయడానికి సెర్ప్ వద్ద తగిన సమాచారం లేదు. సమాచార ప్రక్రియను, సాధనాలను అవసరాలకు అనుగుణంగా నవీకరించుకోవాలి .

**కార్యాచరణ సూచనలు;**

సమాఖ్యల స్వరూపాన్ని, సెర్ప్ పాత్రను తిరిగి రూపొందించడంపై ఏపిమాస్ తోడ్పాటుతో 2–3 రోజులపాటు రాష్ట్ర స్థాయిలో సిబ్బంది రిట్రీట్ నిర్వహించాలి.

సెర్ప్ పి డి లు, పి ఎంలు , క్షేత్రస్థాయి ముఖ్య సిబ్బంది అహ్మదాబాద్ లోని సేవాబ్యాంక్ ను, వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలో సి డి ఎఫ్ (సహవాసిక) ఏర్పాటుచేసిన సహకార సంస్థలను సందర్శించి అవగాహన పెంచుకునేలా చూడాలి,

నాయకులకు, సిబ్బందికి సామర్థ్య నిర్మాణం జరగాలి. అన్ని స్థాయిలలో సమీక్షను పెంపొందించాలి. ■

నీవు వెలిగిపోతుంటే అందరూ నీ వెంట నడిచేవారే, నీ చీకటి రోజులలో ఆఖరుకు నీ నీడకూడా నీ వెంట రాదు

# మహిళల్లో ఐరన్ లోపాన్ని నివారించే గింజలు!

**గుమ్మడి గింజలు**

గుమ్మడి గింజల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఓ కప్పు గుమ్మడి గింజల్లో 9.52 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అందువల్ల ఐరన్ లోపంతో బాధపడే మహిళలు ఈ గింజలు తినడం మంచిది.

**పొద్దుతిరుగుడు గింజలు**

పొద్దు తిరుగుడు గింజల్లోనూ ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ గింజలను డైట్లో చేర్చుకోవడం మంచిది.

**జీడిపప్పు**

జీడిపప్పులో ఐరన్తో పాటు కాపర్ మెండుగా ఉంటుంది. ఇవి హీమోగ్లోబిన్ స్థాయిలు పెంచడంలో - సహాయపడతాయి. అందువల్ల రక్తహీనతతో బాధపడే మహిళలు జీడిపప్పు తినడం మంచిది.

**పిస్తా**

60 గ్రాముల పిస్తాలో ఫైబర్తో పాటు 4.4 గ్రాముల ఐరన్ ఉంటుంది. అలాగే వీటిలో ప్రోటీన్, విటమిన్ ఇ, కాల్షియం, మెగ్నీషియం మెండుగా ఉంటాయి.

**బాదం**

100 గ్రాముల బాదం గింజల్లో దాదాపు 5.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అలాగే వీటిలో ప్రోటీన్స్ కూడా ఉంటాయి. వీటిలోని పోషకాలు మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి.

**హేజిల్ నట్స్**

హేజిల్ నట్స్లో ఐరన్తో పాటు ప్రోటీన్స్, లిపిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి మహిళల్లో సంపూర్ణ ఆరోగ్యానికి కారణమవుతాయి.

**బ్రెజిల్ నట్స్**

బ్రెజిల్ నట్స్ దాదాపు 544 మిల్లీ గ్రాముల సెలీనియం ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని రెట్టింపు చేసి, ఒత్తిడి నివారించడంలో సహాయపడుతుంది. అలాగే వీటిలో ఐరన్, జింక్, కాపర్, మెగ్నీషియం, ఫాస్పరస్ మెండుగా ఉంటాయి.

**వాల్ నట్స్**

వాల్నట్స్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాట్ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి ఇంఫ్లమేషన్ నివారించడంలో సహాయపడతాయి. అలాగే వీటిలోని ఐరన్ రక్తహీనత నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**మెంతులు**

మెంతుల్లోనూ ఐరన్ మెండుగా ఉంటుంది. ఇది బాడీలో రక్తం శాతం పెంచడంలో సహాయపడుతుంది. అలాగే వీటిలో విటమిన్ సి, నియాసిన్, ప్రోటీన్, మెగ్నీషియం మెండుగా ఉంటాయి. ■

## కుక్కఒక్కో 'పంటి గాటు'కు రూ.10వేల పరిహారం!

దేశవ్యాప్తంగా శునకాల దాడులు విపరీతంగా పెరుగుతుండటం, వాటి నియంత్రణపై చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శునకం దాడి సంబంధించిన కేసులో పంజాబ్-హరియాణా హైకోర్టు ఆసక్తికర తీర్పు వెలువరించింది. వీధి శునకాలు, ఇతర జంతువుల దాడి కేసులో పరిహారం చెల్లించాల్సిన ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. కుక్కకాటుకు గురైన వ్యక్తికి ఒక్కో పంటి గాటుకు కనీసం రూ.10వేలు చెల్లించాలని, తీవ్ర గాయమైతే (0.2 సెం.మీ మేర కోతపడినట్లయితే) రూ.20వేల పరిహారం అందించాలని ఆదేశించింది. ■

# బస్తీలలో కొత్త సంఘాల ఏర్పాటు

– భవాని, రాణి, ప్రగతి

ఏపిమాస్, విప్రో కేర్స్ వారు కలిసి గర్భిణీలు, బాలింతలు, రెండు సంవత్సరాలలోపు పిల్లలు, కిశోర బాలికలు కోసం మెహదీపట్నం, కార్వాన్ పరిధిలో అమలుపరుస్తున్న పట్టణ పోషణ పథకం, స్వయం సహాయక సంఘ బృందాలతో కలిసి పనిచేస్తుంది. ఏపిమాస్ ముందు నుండి స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో తనదైన పాత్ర పోషిస్తూనే ఉంది.

అయితే, ఈ ప్రాజెక్ట్ పరిధిలోని సంఘాలు అంత బలంగా లేవు ప్రాజెక్ట్ మొదలైన ప్రారంభంలో చాలావరకి రికార్డ్స్‌లో ఉన్న సంఘాలకు సక్రమంగా పని చేస్తున్న వాటికి చాల



తేడా ఉంది. కొన్ని సంఘాలు రుణాలు తీసుకొని వడ్డీలు చెల్లించక వెనుకబడిపోవడం, కొన్ని సంఘాలు సరైన మీటింగులు లేక అసలు ఎక్కడ డబ్బులు ఎలా వస్తున్నాయో, వెళ్తున్నాయో తెలియక, సభ్యులు, లీడర్ల మధ్యలో విభేదాలు వచ్చి విచ్ఛిన్నం అయిపోయాయి.

ఇంకో ముఖ్య విషయం ఏంటంటే ఈ తరం కోడళ్ళు గాని, కూతుర్లు గాని సంఘాల్లో ఉన్న దాఖలాలు ఎక్కడా లేవు. కార్వాన్ సర్కిల్ పరిధిలో దాదాపు ముస్లిం సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. కొన్ని సమావేశాలు పెట్టినప్పుడు అర్థం అయింది ఏంటంటే అసలు కొంతమందికి స్వయం సహాయక సంఘాలు అనేవి ఉన్నాయి అని కూడా తెలియదు. ఈ ఎడబాటును ఏపిమాస్ కొంతవరకి దూరం చేయ గలిగింది. గడిచిన ఏడు నెలల కాలంలో విజయవంతంగా అయిదు కొత్త స్వయం సహాయక సంఘాలు ఏర్పడడంలో తమ వంతు సహాయ సహకారాలు అందించింది.

ప్రాజెక్ట్ బృందం మొదటగా సంఘాలు ఒకప్పుడు ఉండి ఇప్పుడు ఎక్కడ పని చేయట్లేదో అక్కడ దృష్టి సారించింది. భోజగుట్ట, వివేకానందనగర్ బస్తీలోని మహిళలకు మా బృందం ఒక పెద్ద సమావేశం నిర్వ హించింది. ఈ ప్రాజెక్ట్‌లో పని చేసే ఆరోగ్య కార్యకర్తలందరూ స్వయం సహాయక బృందాల మహిళలు కావడంతో ఎవరైతే సంఘాల్లో ఉండి తప్పు కున్నారో వాళ్ళని ఆ సమావేశానికి తీసుకురావడం జరిగింది.

అందులో ప్రాజెక్ట్ సిబ్బంది వాళ్ళని మొదట సంఘం నుండి పక్కకు తప్పుకోవడానికి కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు కొంతమంది సభ్యులు వడ్డీలు సరిగా కట్టకపోవడంతో ఆ ఋణం అంత వారిపైనే పడిందని కొందరు, లీడర్లు మోసం చేసి డబ్బులు తీసు కున్నారని కొందరు, రుణాలు వచ్చినా వారి చేతిలోకి వచ్చేసరికి 75 శాతం మాత్రమే అందేదని వివరించి వాపోయారు.

దాంతో వారికి ఈ సంఘటనలన్నింటికీ ముఖ్య కారణం నెలవారీగా మీటింగులు పెట్టకుండా కేవలం అవతల వాళ్ళని నమ్మి డబ్బులు ఇవ్వడం, దానికోసం మాత్రమే సంఘాలు సమాఖ్యలు ఉన్నాయని, అన్ని పనులు లీడర్లే చూసుకుంటారని నిర్లక్ష్య దోరణి కారణంగా అందరు సభ్యులకు అసలు సంఘంలో ఏం జరుగుతుంది, కట్టిన డబ్బులకు లావాదేవీలు బ్యాంకుల్లో ఈ రకంగా జరుగుతాయో, సంఘంలో ఉండటం

చిల్లర నాణాలు శబ్దం చేస్తాయి, విలువైన నోట్లు నిశ్శబ్దంగా వుంటాయి; ప్రశాంతంగా వుండు, నీ విలువ పెంచుకో

వలన ఎటువంటి లాభాలు ఉంటాయి అని వివరించి చెప్పడంతో వాళ్ళలో మళ్ళీ సంఘాల్లో చేరాలి అన్న కోరిక కలిగింది.

దానికి కొనసాగింపుగా ఇంకా అదే సభ్యులకు ఇంకో



రెండు సమావేశాలు ఏర్పాటు చేసి సంఘాల్లో ఏ విధంగా రుణాలు తీసుకోవాలి, నెల నెల ఎలా జమ చేసుకోవాలి, మీటింగులు మరియు రికార్డ్స్ సక్రమంగా ఎలా చేస్కోవాలో వివరించడం జరిగింది. అంతేకాకుండా ఇప్పుడు చాలావరకి బ్యాంకులు నేరుగా సభ్యుల ఖతాలోనే రుణాలు విడుదల చేస్తున్నట్లు మా ఆరోగ్య కార్యకర్తల రుణాల వివరాల సహాయంతో వారికి తెలియ జేయడం జరిగింది.

ఆ సమావేశాల తరువాత అదే రెండు స్లమ్స్ పరిధిలో రెండు కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు తోడ్పడడం జరిగింది. వారికి ముందు ఇచ్చిన సూచనల ప్రకారం సభ్యులెవరూ లీడర్ల పైన ఆధారపడకుండా నెల వారీగా ఒక్కొక్కరు బ్యాంకులకి వెళ్లి డబ్బులు జమ చేయడం జరుగుతుంది. ఈ కొత్తగా ఏర్పడిన సంఘాల్లో సరస్వతి పొదుపు సంఘం సభ్యులకి ఈ నెల ఒక్కొక్కరికి పదివేల చొప్పున రుణాలు అందడం జరుగుతుంది.

ఇది అంతా ఒకవైపు అయితే, కార్వాన్ పరిధిలోని ముస్లిం మహిళలు అసలు వాళ్ళ ఇళ్ళల్లో నుండే బయటికి రావడానికి ఇబ్బంది పడతారు. వారిని ఈ మధ్య కాలంలోనే బయటికి తీసుకు వచ్చి సంఘాలు సమాఖ్యలు ఎలా ఉంటాయి? వాటి పనితీరు ఏంటి, వాటివల్ల వీరికి కలిగే లాభాలు ఏంటి అని అన్ని వివరించడంతో వారు కూడా ఒక సంవత్సర కాలనికి సంఘాల్లో కలవడానికి సుముఖత చూపుతున్నారు. అక్కడి బస్తీ పరిధిలో కూడా ఒక రెండు కొత్త సంఘాలు ఏర్పాటు కావడానికి కావలసిన పనులు జరుగుతున్నాయి. అవే కాకుండా మెహదిపట్నం వైపు కూడా ఇంకో రెండు సంఘాల కోసం సిద్ధం అవుతున్నారు.

ఈ సంఘాల సభ్యులతోనే ఏపిమాస్ ప్రతినెల గర్భిణీలు, బాలింతలకు అవసరమయ్యే విషయాలను పంచుకోవడానికి ట్రైనింగ్స్ నిర్వహించి వారిని కూడా వారి కమ్యూనిటీ లోని వారికి చేదోడు వాదోడుగా ఉండాలని వివరించడం జరుగుతుంది.

ఇక్కడ ఉన్న సంఘాలని బలోపేతం చేయడానికి ఆలోచిస్తే అన్ని సంఘాలు ఏదో ఒక చిక్కుల్లో ఉన్నాయి, అయితే అప్పులు ఉండడమా, ఒకరి వడ్డీ అందరి పైన పడడమా ఇలా ఏదో



ఒక అడ్డంకులు ఉండగా, మేము వాటిని కాకుండా కొత్త కోడళ్ళు, కూతుర్లతో సంఘాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఇదంత సులువైన పని కాకపోయినా సంఘాలు, సమాఖ్యల తోడ్పాటు పైనే ప్రాజెక్ట్ మరియు అక్కడి గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం ఆధారపడి ఉన్నందున ఎంత సమయం తీసుకున్న వాటిని బలోపేతం చేయడానికి ఏపిమాస్ బృందం శతవిధాలా ప్రయత్నించి విజయబాటలో పయనిస్తుంది. ■

**ఇతరుల నిబంధనలను నీవు హేళన చేస్తావు సరే , కానీ నీ నిబంధనలూ అలాంటివేనేమో చూడు**

# మహిళలను ఓట్లుగానే చూస్తున్నారు ... సీట్లు ఇవ్వట్లేదు!

జనాభాలో సగ భాగమైన మహిళలను ప్రధాన రాజకీయ పార్టీలన్నీ కేవలం ఓటర్లుగానే చూస్తున్నాయా? అవుననే అంటారు 'తెలంగాణ ఉమెన్స్ కలెక్టివ్' ప్రతినిధి ప్రొఫెసర్ కొల్లాపురం విమల. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ప్రకటించిన పార్టీలు ఆచరణలో అవకాశవాదాన్ని ప్రదర్శిస్తున్నాయనేది ఆమె అభిప్రాయం. 'రాజకీయ వారసత్వం గల మహిళా నేతలు ద్వితీయ శ్రేణి స్థానాలకే పరిమితం అవుతున్నప్పుడు... ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏంటి' అంటారు విమల. తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఆమె 'నవ్య'తో తన అభిప్రాయాలను పంచుకున్నారు.



"మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికిన ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఆచరణలో మాత్రం అవకాశ వాదాన్ని ప్రదర్శిస్తున్నాయి. అందుకు ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్ల సంఖ్య నిదర్శనం. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్... ఏ ఒక్క పార్టీ కూడా 33 శాతం సీట్లను స్త్రీలకు ఇవ్వలేదు. దీన్నిబట్టి మహిళల విషయంలో రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే అని అర్థమవుతోంది.

చట్టసభల్లో ఆడవాళ్లకు రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవితలాంటి వాళ్లు జాతీయ స్థాయిలో కొట్లాడారు. మరి ఆమె ప్రాంతీయ పార్టీల తీరు మీద కూడా స్పందించాలి కదా. ఒక విధంగా రాజకీయ పార్టీలన్నీ స్త్రీల సమస్యలను 'సూపర్ ఫీషియల్' (ఉపరితలాంశం)గా అర్థం చేసుకుంటు న్నాయి. దాన్ని అలానే ఆచరణలో పెడుతున్నాయి.

ఉదాహరణకు గ్యాస్ సిలిండర్ మీద రాయితీ, 'కల్యాణ లక్ష్మి, అమ్మఒడి' లాంటి పథకాలు మినహా ఆడవాళ్లకు అవసరమైనది మరేమీ లేదని మన నాయకులందరూ బలంగా నమ్ముతున్నట్టు వాళ్ల మ్యానిఫెస్టోల ద్వారా స్పష్టమవుతోంది. పార్టీల అధినేతలంతా మహిళలను కేవలం పథకాలు తీసుకునే వ్యక్తులు గానే చూస్తున్నారు. ఎన్నికల ప్రచారాల్లోనూ అదే ధోరణి కనిపిస్తోంది.

**సోదరుల గెలుపు కోసమేనా?**

దేశంలో సమర్థవంతులైన మహిళా నేతలకు కొదవ లేదు. అందులోనూ అత్యంత బలమైన రాజకీయ కుటుంబా లకు చెందిన మహిళలున్నారు. జాతీయస్థాయిలో ప్రియాంకా గాంధీ, ప్రాంతీయ పార్టీలలో షర్మిల, కవిత... వీరంతా సత్తా కలిగిన నేతలైనప్ప టికీ వాళ్ల సోదరుల గెలుపు కోసం సాయం చేసేవరకే పరిమితం కావాల్సిన పరిస్థితి.

ఆయా పార్టీల నిర్మాణం లోనూ వీళ్ల స్థానం ప్రశ్నార్థకం. ఇంకా చెప్పాలంటే, ద్వితీయశ్రేణి నాయకత్వస్థాయికి మించి ఒక్క అడుగు కూడా వారిని ముందుకు వెళ్లనివ్వరు. అంతెందుకు... షర్మిల ఆంధ్రా రాజకీయాల్లో, కవిత స్థానిక రాజకీయాల్లో ఎందుకు కనిపించరు? అంటే వాళ్ల అన్నలను తమ్ముళ్లను గెలిపించేందుకు మాత్రమే మహిళా నేతలు పని చేయాలి. ఇదే ధోరణి ఒక్క రాజకీయాల్లోనే కాదు... అన్ని వ్యవస్థల్లోనూ కనిపిస్తోంది. రాజకీయ వారసత్వం కలిగిన ఆడవాళ్లకే ప్రధానస్రవంతి రాజకీయాల్లో స్థానం లేకపోతే ఇక సాధారణ, మధ్యతరగతి మహిళల భాగస్వామ్యాన్ని ఊహించగలమా? తెలంగాణ ఉద్యమంలో పని చేసిన చాలామంది మహిళలు తర్వాత రకరకాల పార్టీల్లో చేరారు. కానీ వారంతా చేరిన చోటే ఉండిపోయిన పరిస్థితి.

**స్త్రీల దృక్పథం అవసరం...**

కాలానికి ఎదురీది రాజకీయాల్లో నిలదొక్కుకున్న మహిళలు లేకపోలేదు. అయితే ఆ కొద్దిమంది కూడా తమదైన గొంతుకను వినిపించలేకపోతున్నారు. నాయకుల మౌత్వసలు

గా మిగిలిపోతున్నారు. పావులుగా మారుతున్నారు. లేదంటే అధినేతల మెప్పు కోసం బజారున పడేవాళ్లు కూడా కొందరు కనిపిస్తుంటారు. ముఖ్యంగా ఆంధ్రా రాజకీయాల్లో ఈమధ్య అలాంటివాళ్లను ఎక్కువగా చూస్తున్నాం. రాజకీయాల్లోనూ అధికారాన్ని పురుష దృక్పథంతో చూడటంవల్లే ఈ సమస్యకు కారణం. స్త్రీల దృక్పథం నుంచి ఆలోచించి నప్పుడు సమష్టి బాగు కోరుకుంటాం. ఈనాటి రాజకీయాల్లో స్త్రీల దృక్పథం ఒక్క శాతం కూడా కనిపించదు. అంతా ఆధిపత్య భావ జాలానిదే హవా, కనీసం అధికార స్థానాల్లోని కొద్దిమంది మహిళలు అయినా స్త్రీల దృక్పథంతో పని చేసినప్పుడు మాత్రమే మార్పు కొంత మేరకైనా సాధ్యం.

**ఆడవాళ్ల రక్తంతో సమానం...**

ఊళ్లన్నీ ఇప్పుడు మద్యం మత్తులో తూలుతున్నాయి, 'పుస్తకం కొనివ్వమని నాన్నను అడిగితే డబ్బుల్లేవని కసురుకున్నాడు. సాయంత్రం చూస్తే మందు దుకాణంలో...' అంటూ ఏడో తరగతి విద్యార్థిని ఒకరు రాసిన పోయెమ్ చదివి నా మనసు కకావికలం అయింది. దీన్ని బట్టి మహిళలు, పిల్లల జీవితాలను మద్యం ఎంతగా చిన్నాభిన్నం చేస్తుందో ఆలోచించాలి.

గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించడం లాంటి కొన్ని మంచి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది, అంతకు మించి బెల్టు షాపులకు అనుమతి లాంటివి... ఆడవాళ్లకు సామాజిక, ఆర్థిక భద్రతను దూరం చేస్తున్నాయి. ఇదే పరిస్థితి ఆంధ్రాలోనూ చూడవచ్చు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే సొమ్ము ఆడవాళ్ల రక్తంతో సమానం. ఆ విషయం పాలకులు మరిచిపోకూడదు. మన వ్యవస్థలో పెత్తనమంతా పురుషులదే కావడంతో అర్హత కలిగిన మహిళలకు క్షేత్ర స్థాయిలో పథకాలు అందడంలేదని 'తెలంగాణ ఉమెన్స్ కలెక్టివ్' అధ్యయనంతో గుర్తించాం.

**సమాన అవకాశాలెక్కడ..?**

ఇప్పటికీ అమ్మాయిలకు ఉన్నత చదువు అందని ద్రాక్షే. ఇదివరకటి కంటే ఉన్నత విద్యలో అమ్మాయిల నమోదు శాతం పెరిగినా, ఇంటర్ తోనే ఆగిపోతున్నవాళ్ల సంఖ్య కూడా తక్కువేమీ లేదు అమ్మాయిని డిగ్రీకి దూర ప్రాంతాలు పంపించలేక చాలామంది తల్లిదండ్రులు పెళ్లి చేస్తున్నారు. కొందరు అవరోధాలన్నింటినీ దాటి చదువు పూర్తి చేసినా, వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లభించడంలేదు. పెళ్లి మాత్రమే అమ్మాయిల జీవితానికి అంతిమ పరిష్కారంగా భావిస్తున్నారు. దాంతో కష్టపడి అంత చదివినా సమస్య తిరిగి మొదటికి వస్తోంది.

ఉద్యోగాల్లో సమాన అవకాశాలు లేవు. ప్రభుత్వ నియామకాల ఊసే లేదు, అది తట్టుకోలేక ప్రవల్లిక లాంటి నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే... అది అమ్మాయి వ్యక్తిగత సమస్య అంటూ ప్రచారం చేస్తారు. ఆడవాళ్ల సమస్య ముందుకొచ్చిన ప్రతిసారీ వాళ్ల వ్యక్తిత్వాలను కించపరిచడం మొదటి నుంచి మనకు అలవాటే కదా.

కనుక ఇలాంటి ఎన్నో సమస్యల మీద ఆడవాళ్లంతా సంఘటితమై పని చేయాలి, ఓటర్లుగా మనం జనాభాలో యాభై శాతమన్న సంగతి మర్చిపోకూడదు. ప్రభుత్వ విధానాల్లోనూ మార్పులు రావాలంటే స్త్రీ వాద దృక్పథంతో అంతా ఒక్కటి అవ్వాలి. ఆ చైతన్యంతోనే మార్పు సాధ్యం. కనీసం ఇప్పటికైనా ఈ దశాబ్దాన్ని మహిళా దశాబ్దిగా ప్రకటించాలి. ఆ దిశగా పని చేయాలి. లేకపోతే సమాజం పురోగమించదు. స్త్రీల హక్కులను గుర్తించాలి, గౌరవించాలి. ఆచరణలో పెట్టాలి."

**భాగస్వామ్యం పెంచాలి...**

స్త్రీల శరీరాలను, జీవితాలను మార్కెట్ సరుకుగా చిత్రిస్తున్న వినియోగదారీ సంస్కృతిని అరికట్టాలి. మాతృస్వామిక ప్రజాస్వామ్య వైఖరులకు ఊతం ఇవ్వాలి. మైనార్టీ స్త్రీల కోసం ప్రత్యేక కమిషన్‌ను నియమించాలి. ప్రకృతి పరిరక్షణ ప్రణాళికల్లో స్త్రీల భాగస్వామ్యం ఉండాలి. చెరువుల పరిరక్షణ, చిన్ననీటిపారుదల ప్రాజెక్టులు, మంచినీటి పథకాలపై అజమాయిషీ మహిళా పంచాయితీలకు ఉండాలి. అలానే స్కూళ్లు, కాలేజీలకు లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్లను అనుసంధానం చేయాలి. తద్వారా అమ్మాయిల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలి. ఆడవాళ్ల మీద ఎన్నడూ లేనంతగా హింస పెరిగింది. దానికి మూలం ఏమిటనే దిశగా పరిష్కారాలను ఆలోచించాలి. పాలనా వ్యవస్థలోని అన్ని

# లక్నోలో ఎఫ్ పి ఓ - ఎస్ బి ఐ అనుసంధాన సదస్సు !

ఏపిమాస్ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) , సి ఎం ఎస్ వృత్తి, టి ఆర్ ఐ ఎఫ్ సంయుక్త సారథ్యంలో ఎఫ్ పి ఓలతో రుణ అనుసంధానంపై 7 వ రాష్ట్ర స్థాయి సదస్సు 2023 నవంబర్ 23 వ తేదీన ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని 28 జిల్లానుంచి 32 ఎఫ్ పి ఓల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరైనారు. ముంబైలోని ఎస్ బి ఐ ప్రధాన కార్యాలయం ఏ బి యు విభాగం నుంచి,స్థానిక ఎస్ బి ఐ శాఖలనుంచి ఆ బ్యాంక్ అధికారులు, ఏపిమాస్ నుంచి శ్రీ రవిరంజన్ కుమార్, శ్రీ మహేష్ అలగప్ప ఈ సదస్సులో పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ అధికారుల బృందం ఎఫ్ పి ఓల దరఖాస్తులను పరిశీలించి,



29 ఎఫ్ పి ఓలు రుణం పొందడానికి అర్హమైనవిగా తేల్చింది. వాటికి మొత్తం 30.59 కోట్ల రూపాయల రుణం యివ్వడానికి సూత్రప్రాయంగా స్టేట్ బ్యాంక్ అంగీకరించింది.

ఏపిమాస్ యిప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, మధ్యప్రదేశ్, బీహార్, తమిళనాడు లలో రాష్ట్రస్థాయి ఎఫ్ పి ఓ– ఎస్ బి ఐ రుణ అనుసంధాన సదస్సులను నిర్వహించింది.

లక్నో ఎస్ బి ఐ ఉన్నతాధికారులు శ్రీ అరుణ్ కుమార్ సాహు, శ్రీ నటరాజన్, శ్రీమతి గురుప్రీత్ కౌర్, యోగేంద్ర షిల్కే, శ్రీమతి కరుణ జ్యోతి వెలిగించి, సదస్సును ప్రారంభించారు. ఎఫ్ పి ఓ స్వరూపం,నిర్వహణ, బడ్జెట్, ఎఫ్ పి లకు రుణం యివ్వడంపై ఎస్ బి ఐ నిర్వహిస్తున్న వివిధ పథకాలు, రేటింగ్ పరికరం, తదితర అంసాల వివరణతో, సందేహాలకు సమాధానాలతో సదస్సు సాగింది.

సదస్సు ముగింపు కార్యక్రమానికి లక్నోకు చెందిన ఎస్ బి ఐ ఉన్నతాధికారులు శ్రీ శరద్ ఎస్ ఛందక్, శ్రీ ఆనంద్ బిక్రమ్ హాజరయ్యారు,

ఈ సదస్సుతో కలుపుకుని ఏపిమాస్ యిప్పటివరకు 7 రాష్ట్రాలలో 255 ఎఫ్ పి ఓలకు ఎస్ బి ఐ తో రుణానుసంధానం చేసింది. దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో యిలాంటి రాష్ట్ర స్థాయి సదస్సులను ఏపిమాస్ త్వరలోనే నిర్వహించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది ■

---

స్థాయిల్లో స్త్రీల భాగస్వామ్యాన్ని యాభై శాతానికి పెంచాలి.

**సమాధానం దొరకని ప్రశ్నలు...**

పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేయకుండా అభివృద్ధిని ఆశించలేం. ఉదాహరణకు రాష్ట్ర ప్రణాళికా సంఘంలో మహిళలు ఎంతమంది ఉన్నారు? మహిళా కమిషన్ స్వతంత్రంగా, చురుగ్గా ఎందుకు పని చేయదు? ఎక్సైజ్, ఎడ్యుకేషన్ విధానాల రూపకల్పనలో దాని నిర్ణయాధికారాలు ఎందుకు ఇవ్వరు? స్థానిక సంస్థలోని ఆడవాళ్లలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్ని అవకాశాలు ఇస్తున్నాం? వ్యవసాయ, చేనేత రంగంలోని మహిళల శ్రమను, మేధస్సును అసలు గుర్తిస్తున్నామా? వారికెంత బడ్జెట్ ఇస్తున్నాం? ఇవన్నీ సమాధానం దొరకని ప్రశ్నలు, అలాగే స్త్రీలపై పెరిగిన హింసకు అన్ని పార్టీలూ నైతిక బాధ్యత వహించాల్సిందే. ఎందుకంటే స్త్రీలపై హింస, అణచివేత... రాజకీయాలకు అతీతంగా జరిగేది కాదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే... పితృస్వామ్య అధికార నిర్మాణాల్లోనే స్త్రీల అణచివేతకు పునాదులున్నాయి.

**(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)** ■

నీ బలహీనతలు గ్రహిస్తే బలవంతుడివి, లోపాలు గ్రహిస్తే సమర్థుడివి, గుణపాఠం నేర్చుకుంటే వివేకివి

# వ్యర్థాలకు విలువతెచ్చిన రాజీబెన్ !

**కు**టుంబానికి ఆధారంగా నిలవడం దగ్గర నుంచి... తోటి మహిళల సాధికారతకు దోహదం చేయడం వరకూ... బడికి వెళ్ళాలనే కోరిక తీరలేదనే వేదన నుంచి... రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకోవడం వరకూ... రాజీబెన్ వన్కార్ జీవితంలో ఎన్నో దశలను చూశారు. ప్లాస్టిక్ వ్యర్థాలకు పరిష్కారం చూపిస్తూ, పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా దోహదం చేస్తున్న ఈ గుజరాతీ మహిళ కథ... ఆమె మాటల్లోనే...'

''పేదరికం, ఎక్కువమంది సంతానం ఉన్న కుటుంబాలు ఎలా ఉంటాయో తెలుసుకోవాలంటే... మా ఇంటిని మించిన ఉదాహరణ ఉండదు. మేము ఆరుగురు ఆడపిల్లలం, ఒక సోదరుడు, మాది గుజరాత్లోని కచ్ ప్రాంతంలో ఉన్న కొటాయ్ గ్రామం. అమ్మా నాన్నా వ్యవసాయ కూలీలు, వర్షాకాలంలో మాత్రమే వ్యవసాయ పనులు ఉండడంతో... మిగిలిన రోజుల్లో ఇల్లు గడవడమే గగనం. ఇక పిల్లలకి చదువులు చెప్పించే స్తోమత ఎక్కడుంటుంది? అందులోనూ ఆడపిల్లలకి చదువెందుకంటూ ఎన్నో ఆంక్షలు. అలాంటి పరిస్థితుల్లోనూ... రెండేళ్ళపాటు బడికి వెళ్ళలిగాను.

పన్నెండేళ్ళ వయసులో.... బంధువుల అమ్మాయి దగ్గర నేత పని నేర్చుకున్నాను. దానికి మా అమ్మా నాన్నా ఒప్పుకోలేదు. ఇంటి పనులు చేయడం, పొలంలో కూలి పనులకు వెళ్ళడం... రోజులు ఇలా గడుస్తున్నా... నాకు బాగా చదవాలనీ, కొత్త విషయాలు నేర్చుకోవాలనీ ఉండేది. ఇంతలో... వరుసగా నాలుగేళ్ళు కరువు వచ్చి మీద పడింది. తినడానికి తిండి లేక ఇంటిల్లిపాదీ అవస్థలు పడ్డాం. అప్పులు పెరిగిపోయాయి.





దీంతో... సరదాగా నేను నేర్చుకున్న నేత పనే ఇంటికి ఆధారమయింది. నా చెల్లెళ్ళకి కూడా నేర్పాను. నా కాళ్ళమీద నేను నిలబడేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో... నాకు పెళ్ళి చేశారు. అప్పుడు నా వయసు పద్దెనిమిదేళ్ళు.

నా భర్త అంజార్ పట్టణంలో కూలి పనులు చేసేవాడు. నేత పని అక్కడ కూడా కొనసాగిస్తానన్నాను. కానీ మా అత్తింటివారు ఒప్పుకోలేదు. అలా.. పన్నెండేళ్ళు గడిచి పోయాయి. మాకు ముగ్గురు పిల్లలు, ఏదో విధంగా బతుకులు నెట్టుకొస్తున్న సమయంలో... నా భర్త హఠాత్తుగా అనారోగ్యంతో మరణించాడు.

**ఎవరూ ముందుకు రాకపోవడంతో...**

దిక్కుతోచని స్థితిలో అవధ్ నగర్లోని నా సోదరి ఇంట్లో ఆరు నెలలు నేను, నా పిల్లలు తలదాచుకున్నాం. పొలాల్లో, నిర్మాణ పనుల్లో కూలీగా పని చేశాను, కానీ ఒంటరి మహిళనైన నన్ను లోబరుచుకోవాలని చూసినవాళ్ళే ఎక్కువ. చాలా సార్లు ఏడ్చాను. ఆ పనులు మానేద్దామనుకున్నాను, కానీ నా బిడ్డలను ఎలా పోషించాలి? నాకు వచ్చిన నేత పని

ప్రశాంతమైన మనస్సులోనే మంచి ఆలోచనలు పుడతాయి, మనస్సు మలినమైతే ఆలోచనా మలినమే

చేద్దామన్నా... దానికి పెట్టుబడి ఎవరిస్తారు?

అటువంటి దుర్భర పరిస్థితుల్లో... 2009లో... 'ఖామిర్' అనే ఎన్జీవో గురించి తెలిసింది. సాంస్కృతికమైన, వారసత్వంగా వచ్చే హస్తకళలను ప్రోత్సహించే సంస్థ అది. నాకు నేతలో ఉన్న కాస్త అనుభవం గురించి చెప్పి, సాయం చెయ్యాలని కోరాను, దాని నిర్వాహకులు నాకు ఉద్యోగం ఇచ్చారు. నేత కళలో మరింత నైపుణ్యం కోసం శిక్షణలో చేర్పించారు.

ఇతర ప్రాంతాల్లో ఆ సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు వెళ్తూ ఉండడంతో... ఎందరో కళాకారులతో పరిచయాలు ఏర్పడ్డాయి. వారిలో డిజైనర్ హెతల్ ఒకరు. పారేసిన ప్లాస్టిక్తో రూపొందించిన ఒక బ్యాగ్ను ఆమె నాకు చూపించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇలా ఉపయుక్తమైన వస్తువుల తయారీతో పర్యావరణానికి కలిగే మేలు గురించి చెప్పిన తీరు నన్ను బాగా ఆకట్టుకుంది. ఆవిడ ప్రేరణతో ప్లాస్టిక్ వ్యర్థాలతో వస్తువుల తయారీ ఆరంభించాను.

2018లో... 'ఖామీర్' సంస్థ తరపున లండన్ వెళ్లి... నా ఉత్పత్తుల నమూనాలు ప్రదర్శించాను. అక్కడ మంచి ప్రశంసలు లభించాయి, కానీ ఇతర మహిళలకు దీన్ని నేర్పించి, ఉత్పత్తులు తయారు చేయించి, అమ్మితే బాగుంటుందనే నా ప్రతిపాదనను ఆ సంస్థ తోసిపుచ్చింది. దాంతో నేనే సొంతంగా చేయాలనుకున్నాను, కానీ నాతో పని చేస్తున్న మహిళలెవరూ ముందుకు రాలేదు.

నా కూతురు పూజ, నా సోదరి, నేను... మేము ముగ్గురం మా ఊర్లో, ఇరుగు పొరుగు ప్రాంతాల్లో..... పారేసిన ప్లాస్టిక్ సంచులను సేకరించడం మొదలుపెట్టాం. వాటిని ఇంటికి తెచ్చి, కడిగి, రెండు రోజుల పాటు ఎండబెట్టడం, తరువాత పొడవుగా కత్తిరించి, ప్లాస్టిక్ షీట్స్ తయారీకి దారాన్ని తయారు చేయడం... ఇదీ మా పని. అయితే రెండు నెలల్లో కొన్ని షీట్స్ మాత్రమే అమ్మగలిగాను, దిక్కుతోచని పరిస్థితిలో ఉండగా.. ఒక క్లినిక్‌కి చెందిన వైద్యులు నా ఉత్పత్తుల్ని చూశారు. నా ఆలోచనలను తెలుసుకున్నారు.

"ఇలా అమ్మడం వల్ల ప్రయోజనం లేదు. రకరకాల ఉత్పత్తులు తయారుచెయ్యాలి. వాటి కోసం మార్కెటింగ్ వ్యూహాలు ఉండాలి, ఒక బ్రాండ్ ఐడెంటిటీ కావాలి" అని సలహా ఇచ్చారు. పెట్టుబడికి సాయం కూడా చేశారు. దాంతో మేం ఒక యూనిట్ ప్రారంభించాం.

**50కి పైగా ఉత్పత్తులు...**

ప్లాస్టిక్ షీట్లను నా కుటుంబం తయారు చేసేది, వాటిని కుట్టి, ఆకర్షణీయమైన వస్తువులుగా మార్చడానికి కొందరు మహిళలను పనిలో పెట్టుకొని, శిక్షణ ఇచ్చాను. ఈలోగా కొవిడ్ రావడంతో... పనులు కాస్త కుంటుపడ్డాయి. దీంతో వెబ్‌సైట్ ద్వారా అమ్మకాలు ప్రారంభించాం. క్రమంగా డిమాండ్ పెరిగింది.

కరోనా మహమ్మారి తగ్గిన తరువాత... దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లలో మా ఉత్పత్తులను ప్రదర్శనలకు ఉంచాం. ప్రతిసారీ సుమారు తొంభై శాతం వరకూ మా ఉత్పత్తులు అమ్ముడయ్యేవి. ప్లాస్టిక్‌ను దారంగా ఎలా తయారు చేస్తామో వివరించడంతో పాటు, సందర్శకులు స్వయంగా చేసేలా ప్రోత్సహించడం కూడా మా ఉత్పత్తుల మీద ఆసక్తిని పెంచింది.

ప్రస్తుతం హ్యాండ్‌బ్యాగ్‌లు, షాపింగ్ బ్యాగ్‌లు, యోగా మ్యాట్లు, ఫైల్ హోల్డర్స్, కళ్ళద్దాల పెట్టెలు, ట్రేలు, ఫ్రూట్ బాస్కెట్లు, మొబైల్ కవర్లు, పర్సులు, కాలి పట్టాలు, చాపలు... ఇలా యాభైకి రకాలకు పైగా వస్తువులను ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేస్తున్నాం.

మహారాష్ట్రలో గత రెండేళ్ళుగా దాదాపు 600 మంది మహిళలకు శిక్షణ ఇచ్చాను. 'రాష్ట్రపతి అవార్డు, 'స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్'... ఇలా ఎన్నో పురస్కారాలు అందుకున్నాను. మా యూనిట్లో ప్రత్యక్షంగా యాభై మందికి పైగా పని చేస్తున్నారు.

దాదాపు పాతిక గ్రామాల నుంచి వ్యర్థాలను సేకరించడం, వాటిని శుద్ధి చేయడం లాంటి ఇతర పనుల ద్వారా కొన్ని వందల మంది ఉపాధి పొందుతున్నారు. కనీసం వెయ్యి మంది మహిళలకు జీవనాధారం కల్పించడం, ఈ క్రమంలో వీలైనన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చడం పర్యావరణానికి చేతనైనంత సాయం చెయ్యడం నా లక్ష్యం."

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో) ■

నీవు మోసే బరువు కంటె ఆ బరువును నీవు మోసే తీరే నిన్ను ఎక్కువగా కుంగదీస్తుంది

# శ్రమజీవుల 'బరువు' తగ్గించిన గణేశుడు !

**పొ**లాల్లోనో... ఫ్యాక్టరీలోనో... లేదా ఆఫీసులోనో పని చేసేటప్పుడు వెన్నెముకపై అధిక బరువు పడుతుంది. ఓ రైతు బిడ్డగా ఆ బాధ ఎంతలా ఇబ్బంది పెడుతుందో గణేశ్‌రామ్ జాంగీర్‌కు తెలుసు. కానీ అందరిలా అతడు కూడా భరిస్తూ కూర్చోలేదు. 'బరువు' తగ్గించేందుకు ఓ బెల్ట్ కనుగొన్నాడు. ఎంతో మంది శ్రమజీవులకు వెన్ను నొప్పి నుంచి ఉపశమనం కల్పిస్తున్నాడు.

ఎవరీ గణేశ్‌రామ్? ఏమిటా బెల్ట్ ప్రత్యేకత? వ్యవసాయ క్షేత్రాల్లో నిరంతరం పని చేసిన మా అమ్మా నాన్న, చుట్టు పక్కల వారిని ఆరా తీస్తే... తాము ఆ బాధను అనుభవించిన వాళ్లమే అని చెప్పారు. నొప్పి భరిస్తూనే పని కొనసాగించే వారని తెలుసుకున్నాను.



ప్రస్తుత బిజీ జీవనంలో వెన్నుపూసపై నిరంతర భారం పడుతోంది. దీంతో దాదాపు అన్ని రకాల వృత్తుల వారికీ వెన్ను నొప్పి సాధారణమైపోయింది. ఓ నివేదిక ప్రకారం భారత జనాభాలో 60 శాతం మంది వెన్నుపోటుతో ఇబ్బంది పడ్డవారే. కొందరు స్వల్ప నొప్పితో అసౌకర్యానికి లోనవుతుంటారు. మరికొందరిని దీర్ఘకాల సమస్యగా వేధిస్తుంటుంది. ఫలితంగా స్పైనల్‌కార్డ్ దెబ్బ తినడమో... లేదంటే డిస్క్ పక్కకు జరగడమో సంభవిస్తుంది.

గణేశ్‌రామ్‌కు కూడా ఇదే సమస్య ఎదురైంది. రాజస్థాన్ నాగౌర్ జిల్లా అతడిది. రైతు కుటుంబం కావడంతో ఖాళీ సమయాల్లో నారు పోయడం, కుప్ప నూర్చడం వంటి పనులు చేసేవాడు. అయితే రోజూ ఇంటికి రాగానే విపరీతమైన వెన్ను నొప్పితో బాధపడేవాడు. దానివల్ల కంటి నిండా నిద్ర లేక అవస్థలు పడ్డాడు.

**స్వీయ అనుభవం...**

"వ్యవసాయ క్షేత్రాల్లో నిరంతరం పని చేసిన మా అమ్మా నాన్న, చుట్టుపక్కల వారిని ఆరా తీస్తే... తాము ఆ బాధను అనుభవించినవాళ్లమే అని చెప్పారు. నొప్పి భరిస్తూనే పని కొనసాగించేవారు, పెయిన్‌కిల్లర్స్ తీసుకొని తాత్కాలిక ఉపశమనం పొందేవారు, నిద్దర పట్టక మద్యానికి బానిసలైనవారు వారిలో ఉన్నారు.

వీరందరినీ చూసిన తరువాత నొప్పి నా ఒక్కడిదే కాదని అర్థమైంది. దీనికి పరిష్కారం... వెన్నుపూసపై భారం తగ్గించాలి. ఎలా? ఆలోచిస్తుంటే తట్టిందే 'జైపూర్ బెల్ట్'. రెండేళ్ల కిందట దీన్ని మార్కెట్ లోకి ప్రవేశపెట్టా. ఎనిమిది దేశాల్లో పేటెంట్ హక్కులు కూడా తీసుకున్నా.

పని చేసేటప్పుడు ఈ బెల్ట్ ధరిస్తే వెన్నుపై యాభై శాతం భారం తగ్గుతుంది" అంటూ చెప్పుకొచ్చాడు గణేశ్.

**అధిక శాతం రైతులే...**

ప్రస్తుతం అతడు రూపొందించిన బెల్ట్‌ని రాజస్థాన్, మహారాష్ట్రల్లోని రైతులు, భవననిర్మాణ, పరిశ్రమల్లోని కార్మికులు, గంటలకు గంటలు సీట్లకే అతుక్కుపోయే ఉద్యోగస్తులు... ఇలా ఎందరో ఉపయోగిస్తున్నారు. వీరిలో అరవై శాతంమంది రైతులే కావడం విశేషం. "బోష్, మారుతి సుజుకీ వంటి బడా కంపెనీలతో పాటు భారీ ప్రాజెక్టుల్లో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, స్పైనల్‌కార్డ్

**మేలు చేసిన వారిని మరువకు, ప్రేమించే వారిని ద్వేషించకు, నమ్మిన వారిని వంచించకు**

సమస్యలున్నవారు కూడా ఈ బెల్ట్ వాడుతున్నారు" అంటాడు ఈ యువ ఇంజనీర్.

**కాలేజీ రోజుల్లోనే...**

'జైపూర్ ఇంజనీరింగ్ కాలేజీ అండ్ రీసెర్చ్ సెంటర్'లో బీటెక్ చదివే రోజుల్లోనే గణేశ్‌రామ్ తన ప్రాజెక్ట్‌లో భాగంగా తన గ్రామంలోని చాలామంది రైతులు, భవననిర్మాణ కార్మికులతో మాట్లాడాడు. "వారిని సంప్రతించినప్పుడల్లా ఒళ్లు నొప్పులు ఉన్నాయనేవారు. ముఖ్యంగా వెన్నునొప్పి విపరీతంగా బాధి స్తుందనేవారు. వారిలో అధిక శాతం పెయిన్ కిల్లర్స్ వాడేవారు. ఇంకొంతమంది మద్యంసేవిస్తే కానీ రాత్రిళ్లు నిద్ర పట్టేది కాదని తెలిపారు. ఏదేమైనా నొప్పిని భరిస్తూ బతకడమే కానీ ఇంతైనా పరిష్కారం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఒక బెల్ట్ రూపొందించాను"... వివరించాడు గణేశ్.

**ఎలా పని చేస్తుందంటే...**

వెన్నెముకకు సపోర్ట్‌నిస్తూ, దానిపై అదనపు భారం పడకుండా చేస్తుందీ బెల్ట్. గణేశ్ మాటల్లో చెప్పాలంటే... "దీన్ని ఉపయోగించడం చాలా సులువు. జాకెట్‌లా భుజాలకు వేసుకోవాలి. అదేసమయంలో నడుము భాగంలో బెల్టులా పెట్టుకోవాలి. శరీరానికి ఎలాంటి ఇబ్బంది, ఒత్తిడి లేకుండా కుషన్స్, ప్యాడ్స్ ఉంటాయి. గతంలో ఏ పని చేసేవారో బెల్టు పెట్టుకున్న తరువాత కూడా అదే పని ఎలాంటి ఇబ్బందీ లేకుండా చేసుకోవచ్చు. దీనివల్ల యాభై శాతం వెన్నుపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ ప్రాజెక్ట్ 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్'కు ఎంపిక అయింది. వాళ్ల సహకారంతో దీన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాను".

**జీవితమే మారిపోయింది...**

ఇంజనీరింగ్ తరువాత గణేశ్ జీవితమే మారిపోయింది. డిగ్రీ పూర్తవగానే ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కొంతకాలం పనిచేశాడు. అది వదిలేసి తన ఊరికి వెళ్లి 'న్యూంద్రా ఇన్నోవేషన్స్' నెలకొల్పాడు. వైద్యులు, మార్గదర్శకులు, శాస్త్రవేత్తల సహకారంతో తన ఇంజనీరింగ్ ప్రాజెక్ట్‌కు మెరుగులు అద్దడం ప్రారంభించాడు. చివరకు 'జైపూర్ బెల్ట్'కు రూపం ఇచ్చాడు. "యంత్ర గతి శాస్త్రం ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఈ బెల్ట్ పని చేస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి వంద కిలోల బరువు ఎత్తుతున్నాడనుకోండి... అంత బరువునూ అతడు అదనంగా కూడగట్టుకోవాలి. అదే బెల్టు ధరిస్తే అందులో సగం భారం తగ్గుతుంది.

ఎందుకంటే బెల్టు వల్ల ఒకేచోట కాకుండా వెనక భాగమంతటా బరువు సమానంగా పడుతుంది. దీంతో వెన్నుపై ఒత్తిడి తగ్గుతుంది. థర్మోప్లాస్టిక్స్, స్టీల్, ప్లాస్టిక్, కుషన్స్‌తో దీన్ని రూపొందించాను. ధర రూ. 9 వేలు" అంటున్న గణేశ్‌కు ఈ ప్రాజెక్ట్ తరువాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ■

## ఇలా చేస్తే మొక్కలు కళకళ !



- గ్లాసు నీటిలో గుప్పెడు బియ్యం,స్పూను వంట సోడా వేసి కలపాలి. తరువాత అర టీ స్పూను వెనిగర్ కూడా కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి స్ప్రే బాటిల్లో పోయాలి. జీవం కోల్పోయిన మొక్కలపై ఈ ద్రావణాన్ని చిలకరిస్తే.. మొక్కలు పచ్చగా కళకళలాడతాయి.
- ఉల్లిపాయ ముక్కలను నానబెట్టిన నీటిని మొక్కలకు పోస్తే మొక్కలకు మంచి ఎరువుగా పని చేస్తుంది. వెనిగర్ కలిపిన నీళ్లు, సోయాబీన్ నీళ్లు, బీరు కలిపిన నీళ్లు కూడా మొక్కలకు బలాన్ని అందించి చక్కగా పెరిగేలా చేస్తాయి.
- కప్పు వేడినీటిలో స్పూను పంచదార, స్పూను వంట సోడా, స్పూను వెనిగర్ వేసి కలపాలి. కప్పు మీద మూత పెట్టి ఉంచాలి. 48 గంటల తరువాత ఈ నీటిని మొక్కలకు పోస్తే వేళ్లకు బలం అంది మొక్కలు చక్కగా పెరుగుతాయి.

# లాభాలు కురిపిస్తున్న పూల సాగు..

**పా**లిహౌజ్ సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. వివాహాది శుభకార్యాలకు, బొకేల తయారీకి అవసరమైన పూల సాగును చేపట్టి మంచి రాబడిని సాధిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాలిహౌజ్‌తో పూలను సాగు చేస్తున్న రైతులు.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తోటలో పండించిన పూలను కూలీలు సేకరించి.. ఓ గదిలో భద్ర పరుస్తారు. అక్కడ పూల గుత్తిని తయారు చేసి, ప్రతి పువ్వుకు ప్లాస్టిక్ కవర్తో భద్రపరిచి, పదింటిని ఒక గుత్తిగా తయారు చేసి పేపర్ అట్టలో భద్రపరిచి రవాణా చేస్తారు. ఇక్కడ పండించిన పూలను హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలు ఢిల్లీ, రాజమండ్రి, విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో మొక్కకు రూ.25 చొప్పున అర ఎకరానికి 12 వేల మొక్కలను నాటుతున్నారు. ఇవి మూడేండ్ల వరకు నెలకు ఒకసారి పంటనిస్తాయి.

**మొక్క నాటే ముందు..**

ఎకరాకు రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, పెండ్లి సీజన్లో రూ.12 లక్షల వరకూ, అన్ సీజన్లో రూ.10 లక్షల వరకు వస్తుందని, ఇక ఖర్చులు తీసివేయగా, ఆదాయం దాదాపుగా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మిగులుతుందని పలువురు రైతులు చెప్పారు. ఇలా మూడేండ్ల వరకు నిరంతరం పూల దిగుబడితో పాటు ఆదాయం వస్తున్నది. మొక్క నాటే ముందు పెద్ద కట్టలా ఏర్పాటు చేసి కట్టపై మొక్కలను నాటిస్తారు. నీటి ఎద్దడి లేకుండా బోర్లు వేశారు. ఈ బోర్ల నీటిని డ్రిప్ సాయంతో మొక్కలకు నీరందించి పంటలను పండిస్తున్నారు. డ్రిప్పుతో నీరు నేరుగా మొక్క వేరుకు పారడంతో పాటు నీరు ఆదా అవుతుంది. ఏ మొక్క అయిన తెగులు బారిన పడితే తక్షణమే గుర్తించి తగిన మోతాదులో మందులు వాడుతుంటారు. వీటికి చీడపీడలు సోకడం కూడా తక్కువే.

**పెళ్లిళ్ల సీజన్‌లో మంచిధర వస్తుంది**

పెళ్లిళ్ల సమయంలో తాము పండించే పూలకు మంచి రేటు వస్తుంది. పొలంలో జల్బర పూలను వేశాను. ప్రతిరోజు పూలను కోసి హైదరాబాద్ పాటు నగరంలో విక్రయిస్తాను. మేం పండించిన పూలబొకేలతో పాటు శుభ కార్యాలకు



పనికొస్తాయి, మంచి ఆదాయం వస్తున్నది. ప్రభుత్వ సాయం అందడంతో పాలిహౌజ్లో పూలసాగును చేపడుతున్నాం.

*– అంజిరెడ్డి, రైతు కొత్తగూడ*

***రోజుకు 2 వేల పూలు***

ఇక్కడ నిత్యం 2 వేల పూలు చేతికందుతాయి. ఒక్క గుత్తికి రూ.40 నుంచి రూ.60 వరకు ఆదాయం వస్తోంది. ఇక్కడి నుంచి హైదరాబాద్లో పాటు ఇతర రాష్ట్రాలకు నగరాలకు పంపుతున్నా పాలిహౌజ్లోనే సాగు చేయడంతో ఎండాకాలంలోనూ మంచి దిగుబడి వస్తుంది. కరువు పరిస్థితుల్లో ప్రతి రోజు 5 మందికి పైగా కూలీలకు చేతినిండా ఉపాధి చూపుతున్నా. మంచి లాభాలు వస్తున్నాయి. పాలిహౌజ్ సాగుతో సంతోషంగా ఉన్నా.

*– లోకేశ్వరరెడ్డి, రైతు కొత్తగూడెం* ■

# ఏపిమాస్ ప్రాజెక్టులలో ఇంటర్న్‌ల తోడ్పాటు!

– భవాని, ప్రగతి, రాణి

ఏపిమాస్ పట్టణ పోషణ పథకంను ప్రారంభించి సంవత్సర కాలం గడిచింది. ఈ సమయంలో ప్రాజెక్ట్ బృందం ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పరిధిలోని కమ్యూనిటీ సైన్సు కళాశాలకు సంబంధించి బి.ఎస్.సి. నాలుగవ సంవత్సరంలో విస్తరణ విభాగంలో చదువుతున్న విద్యార్థులని మూడు బ్యాచ్‌లుగా ఇంటర్న్‌షిప్ నిమిత్తం తీసుకోవడం జరిగింది.

మొదటి బ్యాచ్‌లో ఉన్న అయిదుగురు విద్యార్థులు ప్రాజెక్ట్‌లో మొదటి అంకమైన బేస్ లైన్ సర్వే చేయడం జరిగింది. రెండవ బ్యాచ్‌లోని అయిదుగురు గృహ సందర్శనాలలో ఆరోగ్య కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉండి విప్రో – 'నో యువర్ పార్టనర్' కార్యక్రమం కొరకు కొన్ని దృశ్య పరికరాలు తయారుచేసి అందులో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.



గడిచిన రెండు నెలల్లో నలభై అయిదు రోజుల నిమిత్తం మొత్తం ఆరుగురు విద్యార్థులు ఏపిమాస్ లోని వివిధ ప్రాజెక్ట్ బృందాలలో చేరి ఉత్సాహంగా తమదైన పాత్ర పోషించారు.

వీరు ముఖ్యంగా ఏపిమాస్‌లో ముఖ్య పాత్ర పోషిస్తున్న వాష్ ప్రాజెక్ట్‌లో పొదుపు సంఘాల నుండి వచ్చే రుణాలను వాష్ (నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత) కొరకు ఎంతవరకు ఏ రూపంలో వాడుతున్నారో తెలుసుకోవ డానికి విద్యార్థులు సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ లోని కొన్ని ప్రదేశాల్లో ప్రాజెక్ట్ బృందం సహకారంతో వెళ్ళడం జరిగింది.

వారు పరీక్షించిన దాని ప్రకారం ఎక్కువ శాతం వాష్ రుణాలు టాయిలెట్స్ బాగు



చేసుకోవడానికి, నీళ్ళ సంపులు కట్టుకోవడానికి ఇంకా ఇతరత్రా మరమ్మత్తుల కోసం వినియోగిస్తున్నారని తెలుసుకున్నారు. ఒక ఋణం నుండి దాదాపు మూడు నుండి అయిదు వేల వరకు వాష్ రుణాల కోసం వినియోగిస్తున్నారని వెల్లడించారు.



అదే కాకుండా సి.డబ్ల్యూ.క్యూ.ఎం – కమ్యూనిటి నీటి నాణ్యత పర్యవేక్షణ (సి.డబ్ల్యూ.క్యూ.ఎం – కమ్యూనిటీ వాటర్ క్వాలిటీ మానిటరింగ్) ప్రాజెక్ట్‌కు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలోని స్లమ్స్‌లో నీటి నాణ్యతను ఎలా పర్యవేక్షించాలో, వాటిలో క్లోరిన్ శాతం ఎంత వరకు ఉండాలో తెలుసుకున్నారు.



ఏపిమాస్ ఘనంగా నిర్వహించిన జాతీయ ఉత్తమ స్వయం సహాయక సమాఖ్యల పురస్కార వేడుకలకి కూడా బ్యాక్ స్టేజి పనుల్లో సహాయం అందించారు. పట్టణ పోషణ పథకం ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలా విభాగాల్లో వారు పని చేసారు.

దీనిలో ముఖ్యంగా ప్రాజెక్ట్ మొదలు అయినప్పటినుండి మారిన లక్ష్య సమూహాల యొక్క కథనాలను చిత్రీకరించారు మరియు రాసి బృందానికి అందించారు. ప్రాజెక్ట్‌లో భాగంగా పాలిచ్చే తల్లులకు వివరించడానికి కొన్ని రొమ్ము మోడల్స్ తయారు చేసి, ఆరోగ్య కార్యకర్తలతో కలిసి గృహ సందర్శనలకి వెళ్ళినప్పుడు పాలిచ్చే విధానాలను, మసాజ్ టెక్నిక్స్‌ని తెలియజేసారు.

దీనికోసం వారందరినీ నీలోఫర్ హాస్పిటల్ పరిధిలోని సుషేన ఫౌండేషన్ వారి ధాత్రి తల్లి పాల బ్యాంక్ సందర్శనకు తీసుకెళ్లడం జరిగింది. అక్కడ వారు నేర్చుకున్న టెక్నిక్స్‌ని కమ్యూనిటిలోని తల్లులకు చాల చక్కగా వివరించారు.

ప్రతి బస్తీలో గర్భిణీలు, బాలింతలు, రెండు సంవత్సరాల పిల్లలతో నిర్వహించే చిన్న మీటింగుల్లో తమదైన పాత్ర పోషించి చాల విషయాలు నేర్చుకున్నామని తెలిపారు.

విప్రో వారు హైదరాబాద్‌లో నిర్వహించిన స్పిరిట్ అఫ్ విప్రో రన్‌లో ఉత్సాహంగా పాల్గొని ఏపిమాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి ప్రభావాన్ని వచ్చిన అతిథులకు ప్రాజెక్ట్ బృందం సహకారంతో వివరించి అందరికి ఏపిమాస్ ఎలా పని చేస్తుందో అర్థమయ్యేలా వివరించడం జరిగింది.

ఇప్పటివరకు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులందరూ తాము ఏపిమాస్ కారణంగా వారి తరగతి గదిలోని విషయాలను ప్రత్యక్షంగా ఆచారణలో పెట్టి చాల విషయాలు నేర్చుకున్నామని, ఈ అనుభవాలు తమకు నిజ జీవితంలో బాగా ఉపయోగపడుతాయని వెల్లడించారు. ■

**నీ ఆకాంక్ష ఎంత బలీయంగా వుంటుందనేదే నీ అదృష్టాన్ని నిర్ణయిస్తుంది**

# అసోంలో తెలుగు ఐ ఏ ఎస్ ఆదర్శ పథం !

**అ**నేకానేక ఉద్రిక్తతలను తట్టుకొని ఆ పనిని ఆమె సమర్థంగా పూర్తి చేశారు. ఆరు గంటల టాస్క్ అద్వితీయంగా ముగిసింది. అందరి మన్ననలనూ అందుకుంది. అంతేకాదు, చివరకు ఆ ప్రక్రియ యావత్ రాష్ట్రానికీ ఒక నమూనాగా, అధికార యంత్రాంగం పరిభాషలో చెప్పాలంటే 'స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్'గా మారింది. కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో అసోమ్ రాష్ట్రంలో ఇదంతా జరిగింది. అలా తాను చేసిన పని, రాష్ట్రానికే నమూనా అయ్యే ఘనత సాధించింది ఒక యువతి. పైపెచ్చు ఆమె మన తెలుగమ్మాయి. ఐఎఎస్ అధికారిణి జల్లి కీర్తి పేరు అలా ఇప్పుడు అసోమ్‌లో మారుమోగుతోంది. ఆ రాష్ట్రంలోని హైలకండి జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా (మన దగ్గర జిల్లా కలెక్టర్‌నే అక్కడ అలా పిలుస్తారు) ఆమె పని చేస్తున్నారు. తెలంగాణలోని జనగామ జిల్లా తరిగొప్పులకు చెందిన ఆమె ఇప్పుడు కరోనాపై పోరులో అసోమ్‌లో కీలకపాత్రధారిణి.

ఆ సంగతులు, అక్కడ సాధించిన తాజా విజయం తాలూకు విశేషాలను 'నవ్య'తో ఆమె ప్రత్యేకంగా పంచుకున్నారు.

"కరోనా వైరస్ కరాళ నృత్యం అసోమ్‌లోని మా జిల్లాను ఆలస్యంగా తాకింది. అయితేనేం, తొలి మరణం మా వద్దే నమోదైంది. మరణించిన వ్యక్తి మా జిల్లా వాడే. కానీ, చనిపోయింది పక్క జిల్లాలోని ఆసుపత్రిలో! అక్కడే అసలు సమస్య మొదలైంది. కరోనా వ్యాప్తిని అడ్డుకొనేందుకు చనిపోయినచోటే ఖననం చేయాలని లోకల్ అధికారులు భావించారు.

**ఉద్రిక్తతల మధ్యనే...**

అయితే సామాజిక వర్గాల రీత్యా అతి సున్నితమైన మా జిల్లాలో పరిస్థితి మరోలా ఉంది. ఒక సామాజిక వర్గానికి చెందినవారిని ఈ కరోనా ముసుగులో చంపేస్తున్నారన్న తప్పుడు ప్రచారం ఒకటి జరుగుతోంది. పైపెచ్చు, మృతుడు సౌదీ అరేబియాలోని రేవు పట్నమైన జెడ్డా నగరానికి వెళ్ళివచ్చిన వ్యక్తి. ఆయన బంధువులంతా క్వారంటైన్‌లో ఉన్నారు. అలాంటప్పుడు మృతదేహాన్ని కూడా చూపించకుండా వేరొక జిల్లాలో అంత్యక్రియలు జరపడం ఉద్రిక్తతను మరింత

## స్వయం సహాయ మహిళలకు డ్రోన్లు

**స్వ**యం సహాయ (డ్వాక్రా) మహిళల కోసం కేంద్రం సరికొత్త పథకాన్ని తీసుకువస్తోంది. స్వయం సహాయక సంఘాలకు కేంద్రం డ్రోన్లు అందించనుంది. స్వయం సహాయక సంఘాలు ఈ డ్రోన్లను రైతులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ఉపాధి పొందొచ్చు. 2023 నుంచి 2026 మధ్య కాలంలో 15 వేల డ్రోన్లను డ్వాక్రా మహిళలకు అందించాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర కేబినెట్ కూడా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇందుకోసం కేంద్రం రూ. 1,261 కోట్లు కేటాయించనుంది.

లబ్దిదారులకు అత్యధికంగా రూ. 8 లక్షల సాయం అందించనున్నారు. డ్రోన్లు పొందిన స్వయం సహాయక సంఘాల వారికి డ్రోన్ పైలెట్ శిక్షణ ఇస్తారు. అంతేకాదు, 10 రోజుల పాటు వ్యవసాయ సంబంధ పనులపై శిక్షణ కూడా ఉంటుంది. తద్వారా... రైతులు పురుగు మందుల పిచికారీ, ఎరువుల వాడకం వంటివి డ్రోన్ల ద్వారా చేపట్టే వీలుంటుంది.

డ్రోన్ల సాయంతో వ్యవసాయ పనుల వల్ల ఎంతో సమయం ఆదా అవడమే కాకుండా, మానవ వనరుల కొరతను అధిగమించే వీలుంటుంది. ఈ పథకం ద్వారా మహిళలు గణనీయంగా ఆదాయం పొందే వీలుంటుందని కేంద్రం భావిస్తోంది.

పెంచే ప్రమాదం ఉంది. ఆ సంగతి గుర్తించి, నా బాధ్యతగా రాష్ట్ర మంత్రిని ఒప్పించి మరీ, మృతదేహాన్ని మా జిల్లాకు తీసుకువచ్చాను. కరోనా బాధితుడు అర్ధరాత్రి రెండు గంటలకు మరణించాడు. అతని భార్య, కొడుకు, కూతురు, అల్లుడు కూడా క్వారంటైన్‌లో ఉన్నారు. కనీసం అతని మృతదేహాన్ని చూపించాలని కోరారు. సున్నిత మానవ భావోద్వేగాలను గుర్తించి, మృతదేహాన్ని అక్కడికి అంబులెన్స్‌లో తీసుకువచ్చాం. కానీ, మృతదేహాన్ని జిల్లాకు ఎలా తెస్తారంటూ మరో వర్గం నుంచి అప్పటికే అక్కడ హల్‌చల్ ఆరంభమైంది. ఈ ఉద్రిక్తతల మధ్యనే... కేవలం కుటుంబ సభ్యులకు మాత్రం మృతదేహాన్ని, అదీ కిటికీలో నుంచి చూపించాం. ఈలోపు అంబులెన్స్ డ్రైవర్ ఇక తనవల్ల కాదంటూ వెళ్ళిపోయాడు. ఈ లోపు మరో డ్రైవర్‌ను తెచ్చాం. కాగా, మృతదేహాన్ని ఖననం చేసేందుకు మున్సిపల్ సిబ్బంది సైతం రాము, పొమ్మన్నారు. ఎలాగైతేనేం వారిని ఒప్పించి తీసుకెళ్ళాం.

**అలా ఒప్పించాం!**

అక్కడే మరోచిక్కు వచ్చింది. ఖననం జరగాల్సింది – మరో సామాజిక వర్గం వారు ఎక్కువగా ఉండే గ్రామంలో! అయితే, తమ గ్రామంలో ఖననం చేయడానికి వీలు లేదు పొమ్మన్నారు అక్కడి మెజారిటీ సామాజిక వర్గ ప్రజలు. ఇదంతా అర్ధరాత్రి దాటిన తరవాతే జరిగింది. ఎలాగోలా అక్కడి వారిని ఒప్పించి, చనిపోయిన వ్యక్తికి అతని మతాచారం ప్రకారం అన్ని కార్యక్రమాలనూ ఆ రాత్రే జరిపించాం. ఉదయం ఎనిమిది గంటలు అయ్యేసరికి రాష్ట్ర యంత్రాంగానికి సమాచారం ఇచ్చాం. నిజానికి మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బంది ఆ మృతదేహం ఖననానికి ముందుకు రాలేదు. అప్పటికప్పుడు వేరే వ్యక్తులతోనే ఆ పని చేయించాం. అయినప్పటికీ మాతో వచ్చిన మున్సిపల్ సిబ్బందిని ఇంట్లోకి రానివ్వమంటూ వారి బంధువులు అడ్డుచెప్పారు. దాంతో వారికి పరీక్షలు జరిపించి, అస్సలు ఏమీ సోకలేదని నిర్ధారించడమే కాదు బంధుమిత్రులను ఒప్పించడం శక్తికి మించిన పనైంది.

**అదే స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్ అయింది!**

కరోనాపై, కరోనా సోకినవారిపై స్థానిక ప్రజల్లో ఉన్న రకరకాల అపోహలను తొలగించడం కోసం నాకుగా నేను చేపట్టిన చర్య ఇది. ఈ విషయం తెలిసిన రాష్ట్ర ఉన్నత అధికార యంత్రాంగం మమ్మల్ని ప్రశంసించింది. ఇకపై కరోనా మృతుల అంత్యక్రియల విషయంలో అసోమ్ అంతటా ఈ ప్రక్రియను అనుసరించడం మేలు అంటూ, దీన్ని స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్(ఎస్ఒపి)గా రూపొందించింది. ఇకపై సదరు విపత్కర పరిస్థితుల్లో ఈ పద్ధతినే అమలు చేయండంటూ ఆదేశించింది. దాదాపు ఆరుగంటల సేపు నాతో సహా మా బృందం అంతా అలుపెరగకుండా పడ్డ కష్టానికి అధికార స్థాయిలో దక్కిన గౌరవం ఇది. మరోవైపు ఈ సమయంలో ఒక్కసారి వెనక్కితిరిగి, సున్నితమైన ఈ జిల్లాకు తొలి మహిళా అధికారిగా నాకు పోస్టింగ్ ఇచ్చినప్పటి సంగతులు గుర్తు చేసుకుంటే, ఎంతో ఆత్మసంతృప్తి అనిపిస్తోంది. నిజానికి అసోమ్‌లో మాది చాలా వెనుకబడిన జిల్లా. సరిగ్గా అర్ధగంట సేపు ప్రయాణిస్తే చాలు, బంగ్లాదేశ్ సరిహద్దులకు చేరుకోగలం. మతపరంగా ఉద్రిక్తతలు ఎక్కువ. ప్రతి వారం ఏదో ఒక సమస్య ఎదురవుతూనే ఉంటుంది. ఇక్కడికి డిప్యూటీ కమిషనర్‌గా వచ్చిన మొట్టమొదటి ఐఎఎస్, మహిళా అధికారిణిని నేనే. ఈ పోస్టింగ్‌కు మునుపు రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఉండేదాన్ని. ఇక్కడకు పోస్టింగ్ ఇచ్చినప్పుడు 'అక్కడికా.. మీరు' అంటూ అందరూ సానుభూతి చూపారు. జాగ్రత్తగా ఉండాలంటూ ఒకింత హెచ్చరించారు కూడా! అయితే, జిల్లాలో బాధ్యతలు చేపట్టాక స్థానిక ప్రజల మనసు చూరగొన్నందు వల్లే కరోనా సమయంలో నాకు ఈ క్లిష్టమైన పని సాధ్యమైంది. అంతకు ముందు చాలా సందర్భాల్లో నా పనితీరు ఎలా ఉందో ప్రజలకు తెలుసు. అలాగే, నేను ఏ సామాజిక వర్గం వైపు మొగ్గు చూపకుండా, నిష్పక్షపాతంగా, ధర్మంగా వ్యవహరిస్తానని వారు నమ్మారు. అందుకే, ఇప్పుడు ఇదంతా చేయగలిగాను.

**అసోమ్‌లో అదుపులోనే ఉంది!**

మొదట్లో నన్ను భయపెట్టి, ఆడవాళ్ళ వల్ల అక్కడ ఏమవుతుందంటూ నిరుత్సాహపరిచి, సానుభూతి చూపిన వాళ్ళు సైతం ఇప్పుడు ఆగి, మా వైపు చూస్తున్నారు. తాజా కరోనా సంగతులకే వస్తే, మా జిల్లాలో ప్రస్తుతం 1700

మంది క్వారంటైన్‌లో ఉన్నారు. ముందు నుంచీ మేము అప్రమత్తం కావడంతో చాలా వరకు పరిస్థితి అదుపులోనే ఉంది. క్వారంటైన్‌లో ఉన్న కుటుంబాల ఇంటి ముందు పింక్ హెచ్చరిక అతికించడంతో, స్థానికంగా ప్రజలు జాగ్రత్త పడుతున్నారు. ఆరంభంలో 14 రోజులకు పరిమితం చేసిన క్వారంటైన్‌ను తరువాత 28 రోజులకు పెంచి జాగ్రత్తగా ఉంటున్నాం. క్వారంటైన్‌లో ఉన్నవారితో అధికారులంతా రోజూ మాట్లాడుతూ, ధైర్యం నూరిపోస్తున్నారు. అదే సమయంలో డేటా అనలిటిక్స్‌ను బాగా ఉపయోగించుకుంటున్నాం. ఎక్కడ, ఎలా ప్రచారం చేస్తే ప్రజలను చైతన్యం చేయవచ్చో అర్థం చేసుకుని మరీ మా సిబ్బంది కార్యరంగంలోకి దిగుతున్నారు. దాంతో ఇప్పటి వరకు సత్ఫలితాలనే అందుకుంటున్నాం" అని వివరించారు జల్లి కీర్తి.

ఇంజనీరో మరేదో అవుతానంటే ఒక చాక్లెట్, ఐఎఎస్ అధికారిణి అవుతానంటే రెండు చాక్లెట్లు ఇస్తానంటూ చిన్నప్పుడు తండ్రి ఇచ్చిన ప్రోత్సాహాన్ని కీర్తి ఇప్పటికీ మర్చిపోలేదు. ఆ ప్రోత్సాహం, ప్రజా శ్రేయస్సులో తనదైన ముద్ర వేయాలనే ఉత్సాహమే ఆమెకు చుక్కాని. అదే ఆమెను సివిల్స్‌వైపు నడిపించింది. ఇప్పుడు మనసున్న అధికారిణిగానూ పేరు తెస్తోంది. ఈశాన్య భారతంలో ఈ తెలుగింటి ఆడపడుచు గడిస్తున్న కీర్తి స్ఫూర్తిదాయకం.

**ఆరేళ్ళలో... ఎంతో నేర్చుకున్నా!**

ఢిల్లీలో సివిల్స్‌కు ప్రిపేరయ్యే రోజుల్లో రకరకాల వర్క్‌షాపుల్లో పాల్గొనేదాన్ని. అలాగే వివిధ ప్రాజెక్టుల్లో పనిచేశాను. అధికారం ఉంటే అన్నీ సులువుగా చేసేయవచ్చు అని అప్పట్లో అనుకునేదాన్ని. అయితే తరతరాలుగా ప్రజల్లో పాతుకుపోయిన కొన్ని విధివిధానాలు, అభిప్రాయాల కారణంగా అన్నీ మనం అనుకున్నట్టుగా సాగవని ఈ ఆరేళ్ళలో నాకు అర్థమైంది. అలాగని నేనేమీ నిరుత్సాహపడలేదు. ఉన్న పరిస్థితులు, పరిమితుల్లోనే అన్నింటినీ చక్కబరచుకుంటూ వెళ్ళాలన్న విషయం గ్రహించా. అలాగే ముందుకు సాగుతున్నా

*జల్లి కీర్తి, ఐ.ఏ.ఎస్. అధికారిణి, అసోమ్*

■

## విడాకులు తీసుకోని సహజీవనం నేరం!

విడాకులు తీసుకోకుండా పరాయి వ్యక్తులతో సంబంధం పెట్టుకుంటే.. అది సహజీవనం కిందకు రాదని, వ్యభిచార జీవితం గుదుపుతున్నట్టే అవుతుందంటూ పంజాబ్–హరియాణా హైకోర్టు కుండబద్దలు కొట్టింది. ఇది నేరం కూడా అవుతుందనితేల్చిచెప్పింది.

పంజాబ్‌కు చెందిన ఒక జంట కొంతకాలంగా సహజీవనం చేసింది. యువతి అవివాహితురాలైతే.. పురుషుడికి మాత్రం పెళ్లయి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రియురాలి విషయంలో భార్యతో విభేదాలు తలెత్తడంతో, ఆమెను వదిలేసి ప్రియురాలితోనే ఉంటున్నాడు. అయితే.. అమ్మాయి (ప్రియురాలి) కుటుంబ సభ్యులు మాత్రం వీరి బంధాన్ని అంగీకరించలేదు. పెళ్లైన వ్యక్తితో సహజీవనం ఏంటని వాళ్లు నిలదీయడమే కాదు, తిరిగి ఇంటికి రమ్మని ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. దీంతో.. ఆ జంట ఇటీవల హైకోర్టుని ఆశ్రయించింది. తామిద్దరం సహజీవనం చేస్తున్నామని, కానీ అమ్మాయి కుటుంబం తరఫు నుంచి ప్రాణహాని ఉందని తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు రక్షణతో పాటు స్వేచ్ఛ కల్పించాలని వాళ్లిద్దరు కోరారు.

ఈ పిటిషన్‌ను జస్టిస్ కుల్దీప్ తివారితో కూడిన ఏకసభ్య ధర్మాసనం విచారించింది. విచారణలో భాగంగా.. పురుషుడికి ఎళ్లై పిల్లలున్నారని, విడాకులు తీసుకోలేదని తేలింది. దీంతో వీరి బంధాన్ని సహజీవనంగా పరిగణించలేమంటూ ధర్మాసనం తేల్చి చెప్పింది. పురుషుడు విడాకులు తీసుకోకుండా అమ్మాయితో కామంతో కూడిన వ్యభిచార జీవితాన్ని గడుపుతున్నాడని పేర్కొంది. ఐసీసీ సెక్షన్ 494/495 ప్రకారం.. ఇది శిక్షార్హమైన నేరమే అవుతుందని స్పష్టం చేసింది. వ్యభిచారం కేసులో విచారణను తప్పించుకోవడం కోసమే ఈ పిటిషన్ వేసినట్లు కనిపిస్తోందని, వారికి ఉపశమనం కల్పించేందుకు నిర్దిష్ట కారణాలు కనిపించడం లేదని పేర్కొంటూ. వారి పిటిషన్‌ని కొట్టివేసింది.

■

# తెలంగాణాలో సేవా కార్యక్రమాలపై టి-మాస్ ప్రణాళిక!

– బ్రహ్మచారి

తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు ఆరోగ్యం, నీరు, వ్యవసాయం, పోషకాహారం, మహిళల అభివృద్ధి, శిశు అభివృద్ధి వంటి సేవలను అందించేందుకు 'తెలంగాణ మహిళా అభివృద్ధి సొసైటీ ' (టి–మాస్) ఏడుగురు సభ్యులతో 2021 జనవరి 21 న తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఐటీ) శ్రీ జయేష్ రంజన్ అధ్యక్షతన ఏర్పాటు జరిగింది.

2023 నవంబర్ 17న 'తెలంగాణ మహిళా అభివృద్ధి సొసైటీ వర్చువల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ జయేష్ రంజన్, శ్రీమతి ఇ. సుధారాణి, శ్రీమతి మహపరా అలీ, శ్రీ పి. మోహనయ్య, శ్రీ జి. వెంగళ్ రెడ్డి, శ్రీమతి జి. సుజాత, శ్రీ సి.ఎస్ రెడ్డి, శ్రీ జి. శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ బ్రహ్మచారి పాల్గొన్నారు. గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని సమీక్షించడంతోపాటు భవిష్యత్తుపై చర్చించడమే ఈ సమావేశం ఉద్దేశం. సమావేశానికి ఆరుగురు బోర్డు సభ్యులు హాజరయ్యారు. వారు సమస్యలను, తమ అనుభవాలను, పంచుకున్నారు. సమస్యల పరిష్కారానికి సలహాలును, సూచనలను అందించారు.

శ్రీ సి.ఎస్. రెడ్డి స్వాగతఫన్యాసంలో సమావేశం ఉద్దేశ్యం, లక్ష్యాలు వివరించారు. టి–మాస్ అమలు చేసిన వినూత్న కార్యక్రమం 'కమ్యూనిటీ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రాజెక్ట్‌పై సంక్షిప్త ప్రదర్శన జరిగింది. ఎస్‌హెచ్‌జి సభ్యుల నుండి ఎంపిక చేయబడిన 120 మంది వలంటీర్లకు వారు నెలకు కనీసం 100 ఎస్ఎంఎస్ లు పంపినందుకు నెలకు రూ.2,400 గౌరవ వేతనం ఇవ్వడాన్ని, నీటి నాణ్యతను పర్యవేక్షించడాన్ని బోర్డు ప్రశంసించింది. టి ఎం ఎ ఎస్ ద్వారా చేపట్టే ఇతర ప్రాజెక్టుల అవకాశాల గురించి బోర్డు చర్చించింది.

**బోర్డు సభ్యుల ప్రధాన చర్చాంశాలు**

బోర్డు సమావేశంలో సభ్యులు పలు కీలక అంశాలపై చర్చించారు. టి–మాస్ ఏర్పాటు, విధానాలు, అవసరాలను ప్రచారం చేయడానికి ప్రభుత్వ శాఖలు, దాతలు, సి ఎస్ ఆర్ కంపెనీలకు, ఇతర వాటాదారులకు ఒక పరిచయ లేఖను పంపాలని శ్రీ మోహనయ్య ప్రతిపాదించారు.

టి–మాస్ అవసరాలను అంచనా వేయాలన్న శ్రీ మోహనయ్య సూచనతో శ్రీమతి సుధారాణి ఏకీభవించారు. పోషకాహార లోపం, రక్తహీనత పెరుగుతూనే ఉన్నందున సి ఎస్ ఆర్ పోషకాహార పథకాన్ని విస్తరించాలని ఆమె సూచించారు.

ప్రస్తుత పరిస్థితులు పాఠశాల విద్యార్థులకు, యువతకు అవసరమైన జీవన నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యాలను సమకూర్చడంలో విఫలమయ్యాయని, వాటిని టి–మాస్ ద్వారా అందించాలని శ్రీ వెంగళ్ రెడ్డి సూచించారు.

ఏపిమాస్, టి–మాస్ , సాధికారత ఫౌండేషన్ పాత్రలను, బాధ్యతలను స్పష్టంగా వివరించాలని శ్రీమతి మహాపర అలీ సూచించారు.

శ్రీమతి సుజాత మాట్లాడుతూ చాలా బస్తీల నివాస ప్రాంతాల్లో తాగునీటి సరఫరా లేదని, కాబట్టి స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యల ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

**కార్యాచరణ ప్రణాళిక ...ముందడుగు!**

చర్చల ఆధారంగా, టి–మాస్ ముందుకు వెళ్లడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. టి–మాస్ లక్ష్యాలను, సాధించడానికి తీసుకోవలసిన తదుపరి దశలు యిలా వున్నాయి:

♦ టి–మాస్ విజయాన్ని నిర్ధారించడానికి, స్పష్టమైన విజన్‌ను, వ్యూహాత్మక పత్రాన్ని రూపొందించాలి. ఇది బాగా పరిశోధించబడిన పరిస్థితుల విశ్లేషణపై ఆధారపడి ఉండాలి. పరిస్థితుల విశ్లేషణ సమగ్రంగా ఉండేలా

చూసుకోవడానికి, టి–మాస్ , తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికా విభాగం, అలాగే జిల్లాలు , సరిహద్దు గిరిజన ప్రాంతాల నుండి సలహాలను కోరాలి, టి–మాస్ వ్యూహాత్మక ప్రణాళిక నిగ్గుతేల్చిన అవసరాలు , టి–మాస్ ప్రధాన సామర్థ్యాలపై ఆధారపడి ఉండాలి.

- తెలంగాణలోని ప్రభుత్వ శాఖలు, సిఎస్ఆర్ ఫౌండేషన్లు, దాతలు, ఎన్ ఐ ఎన్, ఐ ఐ ఎం ఆర్, యం ఎ ఎన్ ఎ జి ఇ–మానేజ్, ఎన్ ఎన్ ఆర్ ఎం–నారం, ఎన్ ఎ బి సి ఓ ఎన్ ఎస్–నాబ్‌కాన్స్ వంటి జాతీయ సంస్థలు, పరిశోధనా సంస్థలు , విశ్వవిద్యాలయాలతో సహా తెలంగాణలోని అన్ని ముఖ్యమైన ఏజెన్సీలకు టి–మాస్ పరిచయలేఖను పంపాలి.
- 2023 అక్టోబర్లో, ఏపిమాస్ ఎస్‌హెచ్‌జి ఫెడరేషన్లపై జాతీయ సమావేశాన్ని నిర్వహించింది. అనేక ఉపయోగకరమైన సూచనలు , సిఫార్సులను అందించిన సమావేశం ఫలవంతమైంది. ఈ సిఫార్సులను అమలు చేయడానికి, టి–మాస్ తప్పనిసరిగా ఒక కార్యాచరణ ప్రణాళికను అభివృద్ధి చేయడానికి సెర్ప్–తెలంగాణతో, మెప్మాతో కలిసి పనిచేయాలి. తెలంగాణలో జిల్లా సమాఖ్యలను బలోపేతం చేయడంలో టి–మాస్ , సెర్ప్ తెలంగాణతో సహకరించాలి.
- టి–మాస్ కంపెనీలు (పరిశ్రమలు & ఐటి సంస్థలు) కూడా వివిధ సిఎస్ఆర్ ప్రాజెక్టను చేపట్టాలి.
- గర్భిణీలు , పాలిచ్చే స్త్రీలు, కౌమారదశలోని పిల్లలలో పోషకాహార లోపాన్ని రక్తహీనతను పరిష్కరించడానికి, పని చేయడానికి టి–మాస్ , యన్ ఐ ఎన్ , ఇతర ప్రసిద్ధ సంస్థలతో భాగస్వామిగా ఉండాలి.
- జిహెచ్ఎంసి పట్టణ మురికివాడల్లో పారిశుధ్యం, పోషకాహారం , ఆరోగ్యాన్ని మెరుగుపరచడం తక్షణ అవసరం. మహిళలపై, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, పోషకాహార లోపాన్ని ఎసరదిద్దడానికి , గిరిజన అభివృద్ధిని ప్రోత్సహించడానికి టి–మాస్ ప్రాధాన్యత ఇవ్వాలి.అదనంగా, టి – మాస్ ప్రాథమిక విద్య లోపాలు పంచుకోవాలి , ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలికల జీవన నైపుణ్యాలమెరుగుదలకు కృషి చేయాలి.
- తెలంగాణలో ప్రముఖ సంస్థగా స్థిరపడేందుకు, దాని లక్ష్యాలను సాధించడానికి టి–మాస్ వినూత్న వ్యూహాలను అనుసరించాలి. ప్రభుత్వం, ఎన్జీఓలు, కార్పొరేట్ రంగం , ఇతర వాటాదారులతో కలిసి పని చేయాలి.
- డిసెంబర్ 2023 టి ఎం ఎ ఎస్ బోర్డు సమావేశంలో, చర్చ , బోర్డు ఆమోదం కోసం విజన్, విస్తృత వ్యూహం, ముఖ్య కార్యనిర్వాహక ప్రాంతాలను సమర్పించాలి.
- బోర్డ్ మీటింగ్ వర్చువల్ మీటింగ్‌లో బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ పాల్గొన్నందుకు, ఉత్సాహంతో చర్చలలో పాల్గొన్నందుకు శ్రీ సిఎస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ■

## పూర్వీకుల ఆస్తిలో కుమార్తెలకు, కుమారులకు సమాన వాటా

భారతీయ చట్టాల పరిధిలో, పూర్వీకుల ఆస్తి వారసత్వంలో కొడుకులు, కుమార్తెలు ఇద్దరికీ సమాన హక్కులను నిర్దేశిస్తుంది. పూర్వీకుల ఆస్తి, నాలుగు తరాల నుండి సంక్రమించిన ఆస్తులుగా నిర్వచించబడింది. వ్యక్తిగతంగా సంపాదించిన లేదా సంపాదించిన స్వీయ–ఆర్జిత ఆస్తికి భిన్నంగా ఉంటుంది. పూర్వీకుల ఆస్తికి చట్టపరమైన హక్కు పుట్టుకతో వారసులకు వస్తుంది. ఆస్తి యజమాని మరణించిన తర్వాత ఈ ఆస్తి విభజన జరుగుతుంది. చట్టపరమైన ఆదేశం లింగ– తటస్థ విధానాన్ని నొక్కి చెబుతుంది, పూర్వీకుల ఆస్తి విభజనలో కుమార్తెలు , కుమారులు సమాన వాటాకు అర్హులని స్పష్టంగా నిర్దేశించారు. ప్రత్యేకించి వారి తండ్రి ఆస్తిలో కుమార్తెల వాటాను ప్రస్తావిస్తూ, లింగ సమానత్వాన్ని కుమార్తెలకు , వారి తండ్రి ఆస్తిలో ఒకే విధమైన హక్కులు కల్పించబడతాయి, ■

# పోస్టాఫీసు ఫిక్స్‌డ్ డిపాజిట్స్ రూల్స్ మారాయ్..

సామాన్యులను పొదుపు వైపు మళ్లించేందుకు పోస్టాఫీసు ద్వారా పలు రకాల సేవింగ్స్ స్కీమ్స్ అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అందులో నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ స్కీమ్స్ మంచి ఆదరణ పొందుతున్నాయి. బ్యాంకుల్లో మాదిరిగానే




ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్లలోనూ అధిక వడ్డీ రేట్లు ఉన్నాయి. ఈ క్రమంలో ఆయా స్కీమ్స్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే వడ్డీ లెక్కింపులో కీలక మార్పులు చేసింది పోస్టల్ డిపార్ట్‌మెంట్. నవంబర్ 7, 2023 రోజున విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాలు వెల్లడించింది. ఏ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు పెనాల్టీ ఎంత ఉండనుంది అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.

మీరు 5 ఏళ్ల టెన్యూర్ గల టైమ్ డిపాజిట్‌లో మీ డబ్బులు ఇన్వెస్ట్ చేశారు అనుకుందాం. మెచ్యూరిటీ టైమ్ కాకముందే నాలుగేళ్లకే మీరు మీ డబ్బులను విత్ డ్రా చేసుకున్నట్లయితే మీకు కేవలం 4 శాతం వడ్డీ మాత్రమే వర్తిస్తుంది. సాధారణంగా కేంద్రం 5 ఏళ్లకు 7.50 శాతం వడ్డీ ఇస్తోంది. దీని ప్రకారం దాదాపు 3.5 శాతం మేర వడ్డీలో కోతపడనుంది. దీంతో భారీగా నష్టపోయే ప్రమాదం ఉంటుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన ఆరు నెలల వరకు ప్రీమెచ్యూర్ చేసేందుకు అనుమతి ఉండదు.

మీరు ఏడాది, రెండేళ్లు, మూడేళ్ల టెన్యూర్ గల టైమ్ డిపాజిట్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసినట్లయితే.. ఆరు నెలల తర్వాతనే ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేసుకోవచ్చు. అలాగే మెచ్యూరిటీకి ఏడాది ముందే డబ్బులు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. మీ డబ్బులు ఎన్ని రోజులు ఆయా స్కీమ్స్‌లో ఉన్నాయో వాటికి మాత్రమే వడ్డీ చెల్లిస్తారు. అది కూడా చాలా తక్కువ వడ్డీ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. ఇలా మీరు రెండేళ్లు, మూడేళ్ల టెన్యూర్ గల టైమ్ డిపాజిట్‌లో ఇన్వెస్ట్ చేసి ముందస్తుగా డబ్బులు తీసుకున్నట్లయితే.. సాధారణంగా అందించే వడ్డీ రేటులో నుంచి 2 శాతం మేర కోత పెడతారు. ప్రస్తుతం ఏడాది టైమ్ డిపాజిట్ స్కీమ్ వడ్డీ రేటు 6.90 శాతం, రెండేళ్ల టెన్యూర్ టైమ్ డిపాజిట్‌కు 7 శాతం, మూడేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లకు 7 శాతం వడ్డీ రేటు ఇస్తోంది. ప్రీమెచ్యూర్ చేస్తే 2 శాతం మేర వడ్డీలో కోతపడనుంది.

మరోవైపు... గతంలో ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లో వడ్డీ లెక్కింపు రూల్స్ వేరుగా ఉండేవి. ఐదేళ్ల టైమ్ డిపాజిట్‌లో డబ్బులు జమ చేసి మెచ్యూరిటీ కన్నా ముందు, నాలుగేళ్లు నిండాక డబ్బులు తీసుకున్నట్లయితే.. వారికి 3 ఏళ్ల టైమ్




డిపాజిట్ స్కీమ్ వడ్డీ రేట్లు వర్తించేవి. కానీ, ఇప్పుడు 4 శాతం మాత్రమే వడ్డీ రేటు ఇవ్వనుంది. అంటే ప్రస్తుతం ఉన్న వడ్డీ రేటుతో పోలిస్తే ఇది 3.5 శాతం తక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో పోస్టాఫీలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన వారు ఈ విషయాను గుర్తుంచుకుని ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేయడం మంచిది. ఇంకా చెప్పాలంటే ప్రీమెచ్యూర్ చేయకపోవడమే మంచిదని చెప్పవచ్చు. ■

మనసుంటే మార్గముంటుంది, మనసు లేకుంటే సాకు సిద్ధంగా వుంటుంది

# రైతు తలరాతను మార్చేసిన ఇజ్రాయెల్ చెట్టు

రాజస్థాన్‌లోని జుంజునులో ఆలివ్ సాగు ఈ రైతు జీవితాన్ని మార్చేసింది. ఇక్కడి రైతులు ఈ వ్యవసాయంతో ధనవంతులవుతున్నారు. ఇజ్రాయెల్ నుంచి తెచ్చిన ఆలివ్ మొక్కలు ఇప్పుడు జుంజునులోని చాలా గ్రామాలలో కనిపిస్తున్నాయి. జిల్లాలో వీటి విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. జుంజునుకి 40 కి.మీ దూరంలో ఉన్న.. ఝరేలీ గ్రామంలోని ముఖేష్ మంజు పొలంలో 450కి పైగా ఆలివ్ చెట్లు ఊగుతున్నాయి. ఈ వ్యవసాయం ద్వారా ఆయన లక్షల్లో సంపాదిస్తున్నారు.



2014 ఆగస్టులో ముఖేష్ వ్యవసాయం ప్రారంభించారు. ప్రారంభంలో కొన్ని మొక్కలు నాటారు. తరువాత మొక్కల సంఖ్యను క్రమంగా పెంచారు. ఇప్పుడు ఆయన పొలంలో 450కి పైగా చెట్లు ఉన్నాయి. దీని వెనక వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సహకారం ఎంతో ఉందని ముఖేష్ తెలిపారు. ముఖేష్.. యూనివర్సిటీలో ఎంఏ, బీఏడీ చదివారు.

ముఖేష్ ఎన్ ఎస్ జి లో పని చేసిన రిటైర్డ్ కమాండో. ఈయన కుటుంబం మొదటి నుంచి వ్యవసాయంతో ముడిపడి ఉంది. పదవీ విరమణ తర్వాత ముఖేష్ వ్యవసాయంలో చేరారు. ఎన్ ఎస్ జి నుంచి రిటైర్ అయ్యాక ఇంటికి వచ్చిన ముఖేష్‌కి... ఆలివ్ చెట్ల వ్యవసాయం చేయమని ఆయన తండ్రి సూచించారు. ఆ తర్వాత ముఖేష్... బికనీర్‌లోని లుంక్‌సర్‌లో ఉన్న రిఫైనరీ నుంచి ఆలివ్ మొక్కలను తీసుకొచ్చారు. పొలంలో నాటడం ప్రారంభించారు.

4 సంవత్సరాల తర్వాత మొక్కలకు ఆలివ్ కాయలు రావడం ప్రారంభించాయి. తొలిసారిగా రూ.60 వేల ఆదాయం వచ్చింది. ఆ తర్వాత క్రమంగా ఆదాయం పెరిగింది. నేడు రూ.1.50 లక్షల వార్షికాదాయం పొందుతున్నారు. ఆలివ్ కాయలను కేజీ రూ.50 నుంచి రూ.60కి అమ్ముతున్నారు. 4 లేదా 5 సంవత్సరాల తర్వాత పెద్ద ఎత్తున ఫలాలు వస్తాయి. వాటిని చాలా కంపెనీలు కొంటాయి. ఈ చెట్టు 1000 సంవత్సరాల వరకు జీవించి ఉంటుంది.

ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు శిష్రామ్ జాఖర్ తెలిపిన వివరాల ప్రకారం... మైనస్ డిగ్రీల నుంచి 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలను తట్టుకునే శక్తి ఈ మొక్కకు ఉంది. శీతాకాలంలో కనీసం 10 డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం. ఇజ్రాయెల్, అమెరికా, చైనా, న్యూజిలాండ్ వంటి అనేక దేశాల్లో ఈ మొక్కలు పెద్ద సంఖ్యలో పెరుగుతున్నాయి. ఆలివ్ నూనెను వంటలో, సౌందర్య సాధనాల కోసం, ఔషధాల తయారీలో, సబ్బుల తయారీలో ఉపయోగిస్తారు. అలాగే సంప్రదాయ దీపాలను వెలిగించడానికి నూనెగా ఉపయోగిస్తారు. ■




# ఈ చెట్లను పెంచండి...కోటీశ్వరులు కండి!

*మీరు ఎవరినైనా డబ్బు అడిగితే, డబ్బు ఏమైనా చెట్లకు కాస్తుందా అంటుంటారు. ఈ డైలాగ్ చాలా సందర్భాల్లో వినే ఉంటారు. కానీ ఇక్కడ నిజంగానే డబ్బు చెట్లకు కాస్తుంది! అవును మీరు కాలక్షేపం కోసం ఈ చెట్లను పెంచినట్లయితే అవి మిమ్మల్ని కోటీశ్వరులను చేస్తాయి. కొన్ని రకాల మొక్కలు నాటిన 8-10 ఏళ్ల తర్వాత చెట్లుగా మారతాయి. దీని ద్వారా మీరు కోట్లు సంపాదించవచ్చు. ఈ ఐదు రకాల చెట్ల గురించి మీరు తెలుసుకోవాలి . గుర్తుంచుకోండి ..చెట్టు పెరిగిన తర్వాత మాత్రమే మీకు ఆదాయం వస్తుంది.*




**చందనం:** ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కలప. కిలో చందనం సుమారు 27 వేల రూపాయలు. ఒక గంధపు చెట్టు 15-20 కిలోల కలపను ఇస్తుంది. అంటే శ్రీగంధం చెట్టును పెంచేంత జాగ్రత్తగా, ఓపికగా ఉంటే అది మిమ్మల్ని కోటీశ్వరులను చేస్తుంది. మీరు ఎంతగా చెట్లుపెంచితే అంత ధనవంతులు అవుతారు.




**ఫిర్చెట్టు:** ఈ చెట్టును నాటడానికి అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ. ఈ చెట్టు పెరగడానికి నీరు చాలా అవసరం. కానీ ఈ చెట్టు ఎటువంటి ప్రత్యేక నిర్వహణ లేకుండా పెరుగుతుంది. ఈ చెట్టుపూర్తిగా పెరగడానికి 8-10 సంవత్సరాలు పడుతుంది. దాని నుంచి ఔషధ తైలం తీస్తారు.



**మహోగని వుడ్:** ఈ కలప నీటి నిరోధకతను కలిగి ఉంటుంది. దీనర్థం మహోగని కలప నీటిచే ప్రభావితం కాదు. ఈ నాణ్యత కారణంగా ఇది మార్కెట్లో చాలా ఖరీదైనది. ఎందుకంటే దానితో తయారు చేసిన ఫర్నిచర్ధర కూడా డిమాండ్లో ఉంది. మహోగని కలప ప్రస్తుతం కిలో రూ. 2,000 నుంచి 2,500 పలుకుతోంది.

**కుంట చెట్టు:** ఎకరం పొలంలో ఈ రకం చెట్లను నాటితే కోట్లాది రూపాయలు సులభంగా సంపాదించవచ్చు. ఇది ఔషధ మొక్క మాత్రమే కాదు, దాని కాండం కూడా తినదగినది. ఈ చెట్టు తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో పెరుగుతుంది. ఈ చెట్లు తమ చుట్టూ ఉన్న మట్టికి నత్రజని మరియు భాస్వరం కలుపుతాయి. ఇది పంట దిగుబడిని మెరుగుపరుస్తుంది.







**టేకు చెక్క:** ఈ కలపకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. దీన్ని బలమైన చెక్క అని పిలుస్తారు. ఇంటి నిర్మాణంతో పాటు ఫర్నీచర్, డెకరేషన్ వంటి వస్తువుల తయారీకి ఉపయోగిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే, టేకు చెట్టును కలప రాజు అని పిలుస్తారు. ఈ చెట్టు పెరగడానికి 10–12 సంవత్సరాలు పడుతుంది. దీంతో రూ. 25–30 వేల ఆదాయం వస్తుంది. ■

ప్రతి రోజూ తెల్లవారేసరికి రెండు మార్గాలు; ఇంకా నిద్రిస్తూ కలలు కనడమా? లేచి ఆ కలల సంగతి తేల్చడమా?

# ఆమె మరుగుజ్జు ...అయితేనేం... ఐఏఎస్ ఆఫీసర్ !

సంకల్ప బలం ముందు తలవంచిన వైకల్యం.. ఓ మరగుజ్జు.. అయినప్పటికీ కుమిలిపోకుండా, అపారమైన ఆత్మవిస్వాసంతో తన అంగవైకల్యాన్ని జయించింది. కోట్లాదిమంది యువతలో పదుల సంఖ్యలో అతి కొద్దిమందికి



మాత్రమే సాధ్యపడే ఐఏఎస్‌లో ఉత్తీర్ణురాలైంది. మనిషి ఎదగడానికి బాహ్య సౌందర్యం అవసరం లేదని.. సంకల్పబలంతో దేనినైనా సాధించవచ్చని నిరూపించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచింది ఆరతి డోగ్రా ఐఏఎస్.

ఆర్తి డోగ్రా ఐఏఎస్.. 'విగ్రహం చిన్నది కానీ కీర్తి గొప్పది' అనే సామెతను అక్షరాలా నిజం చేసింది. కేవలం మూడు అడుగుల మూడు అంగుళాల పొడవు గల ఆర్తి డోగా అనేకమందికి ఒక ఉదాహరణగా నిలిచింది. యుపిఎస్‌సి ఐఎఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి జ్ఞానం, ప్రతిభ మాత్రమే ఉపయోగపడుతుందని ఆర్తి రుజువు చేసింది.

ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్‌లో ఆర్తి జన్మించారు. ఆర్తి తండ్రి రాజేంద్ర డోగ్రా ఇండియన్ ఆర్మీలో కల్నల్, తల్లి కుంకుమ్ డోగ్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు. ఆర్తి పుట్టిన సమయంలో, వైద్యులు ఆమె శారీరక బలహీనత గురించి చెప్పారు. ఆర్తి తల్లిదండ్రులు ఆమె అంగవైకల్యం గురించి ఆలోచించలేదు. తల్లిదండ్రులు ఆర్తి విద్యపై పూర్తి దృష్టి పెట్టారు.

డెహ్రాడూన్ లోని వెల్హామ్ బాలికల పాఠశాలలో ఆర్తి తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. తరువాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని శ్రీరామ్ కళాశాల నుండి కామర్స్ డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు. ఆర్తి మళ్ళీ స్వస్థలం డెహ్రాడూన్కు చేరుకున్నారు. అప్పుడు ఆర్తి ఉత్తరాఖండ్‌లోని మొదటి మహిళా ఐఎఎస్ అధికారి మనీషా పవార్ని కలిశారు. అప్పుడు మనిషాను స్ఫూర్తిగా తీసుకున్న ఆర్తి ఐఏఎస్ కావాలని నిర్ణయించుకున్నారు. పట్టుదలతో చదివి యుపిఎస్సి పరీక్షలకు రెడీ అయ్యారు. 2006లో మొదటి ప్రయత్నంలోనే ఆర్తి ఐఎఎస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

రాజస్థాన్లోని బికనీర్ కలెక్టర్ ఉన్నప్పుడు ఆర్తి పరిశుభ్రత కోసం 'బంకో బికానో' ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారం కింద, బహిరంగ ప్రదేశంలో మల విసర్జన చేయవద్దని ఆమె జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే, పక్కా మరుగుదొడ్లను కూడా గ్రామాల్లో నిర్మించారు.

ఆర్తి ఈ ప్రచారాన్ని 195 గ్రామ పంచాయితీలకు విజయవంతంగా నిర్వహించారు. ఇది మంచి రిజల్ట్ ఇవ్వడంతో తరువాత పొరుగు జిల్లాలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వీకరించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఆర్తి చేపట్టిన ప్రచారాన్ని ప్రశంసించారు.

జోధ్‌పూర్ డిస్కమ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళా ఐఎఎస్ అధికారిణిగా ఆర్తి ఖ్యాతి గాంచారు. తన పొట్టితనాన్ని బట్టి ప్రతికూల వ్యాఖ్యలను పట్టించు కోకుండా తాను కోరుకున్న విజయం సొంతం చేసుకున్నారు. ఆర్తి కథ చాలామంది వైకల్యం కల వారికీ స్ఫూర్తిదాయకం. ■

# వాతావరణ మార్పుల ప్రభావం

## వ్యవసాయంపై ...

వాతావరణ మార్పులు - వ్యవసాయం కరువు కాటకాల పాలు
పెరిగే ఎండలతో కరువు కాటకాలు - అధికమైన చీడపీడలు
భూమి గట్టిపడటం - భూసారం తగ్గిపోవడం
అడుగంటిన భూగర్భ జలాలు - ఆవిరవుతున్న నీటి వనరులు


భూమిలో తేమ లేదు - వేసిన విత్తు మొలవదు
అకాల వర్షాలు - నీరంతా సముద్రం పాలు
భూమిలోకి నీరు ఇంకదు - పంటకు నీరు అందదు

చేతికి రాని పంటలు - తగ్గిపోతున్న పంట దిగుబడులు
మేత, నీరు అందని జీవాలు - తగ్గిపోతున్న పశు సంపద
ఉపాధిలేని కుటుంబాలు - పెరుగుతున్న వలసలు
అప్పుల భారంతో వ్యవసాయం నష్టాల పాలు-
కృంగిపోతున్న రైతన్న జీవితాలు
అయినా... వానకోసం రైతన్న పడిగాపులు





## జీవనోపాధులపై....






ఆహార
భద్రతకు ముప్పు



పోషకాహార
లోపాలు




తగ్గే ఉపాధి
అవకాశాలు



రోగాలతో
పెరుగుతున్న ఖర్చులు



పంట నష్టాలతో
పెరిగే అప్పులు



పెరిగే వలసలు

NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-12-2023 ; Posting Date: 05 & 06-12-2023
RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23

## ఎఫ్ పి ఓ ల పై ఇండియాలో ఇథియోపియా బృందం అధ్యయనం ... మరికొన్ని దృశ్యాలు





ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లి ప్రాంతంలో ...





కర్ణాటక రాజధాని బెంగుళూరులో ... మహారాష్ట్రలో...





సమాఖ్యలకు నవజీవన కల్పనపై సమాలోచనలు ... మరికొన్ని దృశ్యాలు





ఎఫ్ పి ఓలతో ఎస్ బి ఐ అనుసంధానంపై లక్నోలో ఏపిమాస్ ఆధ్వర్యంలో సదస్సు ... మరికొన్ని దృశ్యాలు





ఏపిమాస్ నిర్వహణలో 'ధ్వని ఫౌండేషన్ ' కార్యక్రమం ... పెదతిప్ప సముద్రంలో శ్రీ సి ఎస్ ... ఏపి నాబార్డ్ సి బి బి ఓలకు శిక్షణ

To ADDRESS



హైదరాబాదులో నాబార్డ్ ఏపి సమీక్షా సమావేశం

బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి
ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089